# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

ప్రచురణ : కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 12 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజీలు : 08 ఆదివారం 08-03-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/


Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




అసెంబ్లీలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారు



కాంగ్రెస్‌ది ప్రతీకార పాలన



## నేడు ఢిల్లీలో 110 దేశాల ప్రతినిధులతో సదస్సు...

ఏపీ బ్రాండ్ ఇమేజ్‌పై సీఎం చంద్రబాబు ప్రజెంటేషన్

- నేడు ఢిల్లీలో రైసినా డైలాగ్ 2026 సదస్సు
- హాజరుకానున్న సీఎం చంద్రబాబు
- సాంకేతికత వినియోగం మరియు సుపరిపాలనపై కీలక ఉపన్యాసం చేయనున్న ముఖ్యమంత్రి
- సదస్సుకు హాజరుకానున్న 110 దేశాలకు చెందిన 2,700 మంది అంతర్జాతీయ ప్రతినిధులు

# విద్య కోసం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నాం

## 2023 ఎన్నికల్లో కష్టపడి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు


### చిత్తశుద్ధితో ప్రజల ముందుకు వచ్చాం



హైదరాబాద్: మిత్రుడి కోసం చివరి ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని, నేను కూడా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మాదిగ ఎంప్లాయిస్ కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో శిల్పకళావేదికలో సీఎంకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 2023 ఎన్నికల్లో కష్టపడి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని అన్నారు. చిత్తశుద్ధితో ప్రజల ముందుకు వచ్చాం కాబట్టే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. " మీ లక్ష్యాన్ని సాధించడానికి చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. రిజర్వేషన్ల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాడారు. ప్రజాజీవితంలోకి వచ్చినప్పటి నుంచి మీ సమస్యను చూస్తూనే ఉన్నాను. మీ న్యాయమైన హక్కును సాధించడానికి మీతోపాటు నడిచా. కులాల వర్గీకరణకు సభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాం. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. అన్ని సమస్యలకు వర్గీకరణ పరిష్కారం కాకపోవచ్చు. మీ సమస్యలు పరిష్కరించేటప్పుడు అడ్డుకునేవారిని మీరే నిలువరించాలి. బాధ్యతతో వ్యవహరిస్తే మీ జాతికి న్యాయం జరుగుతుంది. ప్రగతి ప్రణాళికలో నిర్లక్ష్యంగా ఉండొద్దు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంక్షేమ ఫలాలు అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం. మీరు పన్నులు సక్రమంగా వసూలు చేసి ఖజానా నింపితే పేదలకు మేలు జరుగుతుంది. పంచడానికి ప్రభుత్వం వద్ద భూములు లేవు. చదువు ఒక్కటే ప్రజలకు ఇవ్వగలిగే ఆస్తి. విద్య కోసం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నాం. ప్రభుత్వ ప్రణాళికలను అమలు చేసేది మీరే. భవిష్యత్‌లో మీ హక్కులకు చట్టబద్ధత కల్పిస్తాం. గత ప్రభుత్వం గొర్రెలు, బర్రెలు, చేప పిల్లలు ఇచ్చింది. కానీ, చెప్పులు కుట్టే ఈ జాతి ప్రజలు డాక్టర్లు, ఇంజినీర్లు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు కావాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## తెలంగాణలో ముందుగానే ముదిరిన

- ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- ములుగు జిల్లాలో 39 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు
- ఆరు జిల్లాల్లో 40 డిగ్రీలు దాటే అవకాశం, ఆరెంజ్ అలర్ట్ జారీ
- ఉత్తర భారతం నుంచి వీస్తున్న వేడి గాలులే కారణమని వెల్లడి
- మధ్యాహ్నం బయటకు రావొద్దని ప్రజలకు నిపుణుల సూచన



హైదరాబాద్: తెలంగాణలో వేసవి తన ప్రతాపాన్ని ముందుగానే చూపిస్తోంది. మార్చి నెల ప్రారంభంలోనే సూర్యుడు భగభగ మండుతూ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాడు. సాధారణంగా మార్చి మూడో వారం తర్వాత పెరిగే ఎండల తీవ్రత, ఈసారి ఫిబ్రవరి రెండో వారం నుంచే మొదలైంది. ఈ ఏడాదిలో తొలిసారిగా నిన్న ములుగు జిల్లా మిగతా.. 2లో

## ఏపీలో 13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం



- సీఎం చంద్రబాబు కీలక ప్రకటన
- 13 నుంచి 16 ఏళ్ల వయసు వారిపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉందని వెల్లడి

అమరావతి: సోషల్ మీడియా వినియోగంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 13 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా వాడకుండా నిషేధం విధిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. శుక్రవారం అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై మాట్లాడుతూ ఆయన ఈ కీలక విషయాన్ని వెల్లడించారు. రాబోయే 90 రోజుల్లోగా దీనికి సంబంధించి మిగతా.. 2లో

## విపక్షం లేకున్నా ఐదు కోట్ల ప్రజల కోసమే చర్చలు


- 15 రోజుల పాటు అసెంబ్లీలో చర్చలు జరిపినట్లు చంద్రబాబు వెల్లడి
- గత పాలకుల విధ్వంసం నుంచి ఏపీ పునర్నిర్మాణం జరుగుతోందని ఉద్ఘాటన
- సభలో లేకుండా పారిపోయిన పార్టీ ప్రతిపక్ష హోదా కోసం డిమాండ్ చేస్తోందని ఎద్దేవా
- ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్న సీఎం



అమరావతి: గడచిన పదిహేను రోజులుగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ వేదికగా కేవలం చట్టాలు చేయడం మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా అర్థవంతమైన చర్చలు జరిగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల ముగింపు సందర్భంగా సభలో మిగతా.. 2లో

## అందుకే మాదిగల వైపు నిలబడ్డా

- మేం మాటలతో గెలవలేదు.. కమిట్‌మెంట్‌తో గెలిచాం
- తెలంగాణ పునర్నిర్మాణంలో మాదిగల భాగస్వాములు కావాలి
- ప్రజల జీవితాల్లో మార్పు రావాలన్న బలమైన ఆకాంక్షతో 2023 ఎన్నికల్లో కష్టపడి ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు



హైదరాబాద్: చాలా కాలం నుంచి ఎస్సీ వర్గీకరణ అంశం నలుగుతోందని, ఈ అంశాన్ని 20 ఏళ్ల నుంచి గమనిస్తున్నాని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో తెలంగాణ మాదిగ ఉద్యోగుల సమన్వయ కమిటీ నిర్వహిస్తున్న ధన్యవాద సభలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ' మేం మాటలతో గెలవలేదు.. కమిట్‌మెంట్‌తో గెలిచాం. వర్గీకరణ అంశంలో మాదిగవైపు న్యాయం ఉంది. అందుకే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మాదిగల వైపే నిలబడ్డాను. తెలంగాణ పునర్నిర్మాణంలో మాదిగల మిగతా.. 2లో

## కలరి మార్షల్ ఆర్ట్ ను ప్రయత్నించిన రాహుల్ గాంధీ...



ఢిల్లీ: లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేరళ పర్యటనలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఇడుక్కి జిల్లాలోని మరియన్ కాలేజీ (కుట్టిక్కనం క్యాంపస్) విద్యార్థులతో ఆయన ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా కేరళ అత్యంత ప్రాచీన యుద్ధ విద్య అయిన 'కలరిపయట్టు' (కలరి) విన్యాసాలను విద్యార్థులతో మిగతా..2లో

## రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ



- అంబర్ పేట ఫ్లైఓవర్ కింద సర్వీస్ రోడ్డు నిర్మాణంలో అడ్డంకులు
- సర్వీస్ రోడ్డు పూర్తికాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారన్న కిషన్ రెడ్డి
- రేవంత్ రెడ్డి చొరవ చూపి సమస్య పరిష్కరించాలని కోరిన కేంద్ర మంత్రి




## కేరళలో ఎన్నికల ప్రచారం కోసం రేవంత్ సర్కార్ వందల కోట్లు తగలేస్తోంది

- కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఖజానా ఏటీఎంలా మారిందన్న హరీశ్
- ఇక్కడ హామీలను విస్మరించి.. కేరళలో దొంగ ప్రచారం చేసుకుంటున్నారని మండిపాటు
- రాష్ట్రంలో రైతులను మోసం చేశారని విమర్శ

## జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది

### అసెంబ్లీలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ

- తాజా బడ్జెట్ 5 కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపమన్న పవన్
- వైసీపీ హయాంలో విద్యుత్ సంస్థలు రూ. 1.29 లక్షల కోట్ల నష్టాల్లో కూరుకుపోయాయని వెల్లడి
- రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపం




అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనసభలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై జరిగిన చర్చలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ పాలనలో జరిగిన 'ఆర్థిక విధ్వంసం' కారణంగా రాష్ట్రం దాదాపు 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రూ. 3.32 లక్షల కోట్ల బడ్జెట్, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపమని ఆయన కొనియాడారు. మిగతా.. 2లో

## ఈ నెలాఖరు నాటికి నక్సలిజం పీడ విరగడవుతుంది



ఢిల్లీ: దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా మరోసారి స్పష్టం చేశారు. ఒడిశాలోని కటక్‌లో జరిగిన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) 57వ రైజింగ్ డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మిగతా..2లో

## కొన్ని దేశాలు మధ్యవర్తిత్వానికి ప్రయత్నిస్తున్నాయి



ఢిల్లీ: అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ.. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్య తర్వాత తీవ్రతరమైన ఉద్రిక్తతలను తగ్గించేందుకు "కొన్ని దేశాలు మధ్యవర్తిత్వ ప్రయత్నాలు ప్రారంభించాయి" అని ఆయన ప్రకటించారు. ప్రాంతీయ మిగతా..2లో

### అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంలో
# వందలాది చిన్నారులు మృతి

ఢిల్లీ: అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ దాడుల కారణంగా పశ్చిమాసియాలో వందల సంఖ్యలో చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని యూనిసెఫ్ ఆందోళన వ్యక్తం చేసింది. గత నెల 28న ప్రారంభమైన యుద్ధం నేటితో ఏడవ రోజుకు చేరుకున్నది. ఈ యుద్ధంలో అత్యధికంగా ఇరాన్‌లో చిన్నారులు చనిపోయినట్లు తెలిపింది. ఇరాన్‌లో 181 మంది, లెబనాన్‌లో 7గురు, ఇజ్రాయెల్‌లో ముగ్గురు, కువైట్‌లో ఒకరు మృతి చెందినట్లు వెల్లడించింది. యుద్ధాలను పిల్లలు ప్రారంభించరని కానీ వారు కూడా మూల్యం చెల్లించుకుంటున్నారని పిల్లల హక్కులు, ఆరోగ్యం, విద్య, సంక్షేమం కోసం పనిచేసే ఈ ఐక్యరాజ్య సమితి ఏజెన్సీ ఆవేదన వ్యక్తం చేసింది. పశ్చిమాసియాలో సైనిక ఉద్రిక్తతలు ఇప్పటికే చిన్నారులపై ఆందోళనకర ప్రభావాన్ని చూపిందని పేర్కొంది. ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త ఆపరేషన్‌లో మొదటి రోజు ఇరాన్‌లోని మినాబ్‌లో ఒక బాలికల పాఠశాలపై దాడి జరగగా, 160 మంది చిన్నారులు మృతి చెందినట్లు ఇస్లామిక్ రెవెల్యూషనరీ గార్డ్ కోర్ తెలిపింది.

## 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా వినియోగంపై నిషేధం: కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం

కర్ణాటక: కర్ణాటక ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకున్నది. 16 సంవత్సరాల లోపు పిల్లలు సోషల్ మీడియా వాడకంపై నిషేధం విధించింది. ఈ మేరకు బడ్జెట్ సమర్పణ సందర్భంగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అసెంబ్లీలో ప్రకటించారు. పిల్లలు మొబైల్ ఫోన్ వ్యసనం బారిన పడకుండా అడ్డుకోవడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మొబైల్ ఫోన్‌లను ఎక్కువగా ఉపయోగించడం పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మొబైల్ అతి వినియోగం వల్ల కంటిచూపు సమస్యలు, ఊబకాయం, నిద్రలేమి, ఏకాగ్రతలోపం తదితర సమస్యలు వస్తున్నాయి. 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాపై నియంత్రణ అవసరమని నిపుణులు కూడా సూచిస్తున్నారు. ఈ క్రమంలో కర్ణాటక ప్రభుత్వం 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇదిలా ఉండగా, కర్ణాటక అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆయన రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఇది 17వసారి. రాష్ట్రంలో ఎక్కువసార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నేతగా ఆయన రికార్డు సొంతం చేసుకున్నారు. భారతదేశంలో అత్యధికసార్లు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నేతల జాబితాలో రెండవ స్థానంలో ఉన్నారు.

## ఇరాన్ విషయం పూర్తయ్యాక క్యూబా సంగతి చూస్తాం: ట్రంప్ హెచ్చరిక

ఢిల్లీ: మొదట ఇరాన్ విషయం తేల్చిన తర్వాత క్యూబాపై దృష్టి సారిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. 2025 మేజర్ లీగ్ సాకర్ ఛాంపియన్స్‌గా నిలిచిన ఇంటర్ మయామి జట్టుకు శ్వేతసౌధంలో ట్రంప్ ఘనంగా ఆతిథ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం ఇరాన్ పని ముగించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇజ్రాయెల్‌తో కలిసి అనుకున్న దానికంటే వేగంగానే తమ దళాలు ఇరాన్‌పై దాడులు కొనసాగిస్తున్నాయని అన్నారు. వరుస దాడుల వల్ల ఇరాన్ సైనిక సామర్థ్యాలు కూడా భారీగా క్షీణించాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇజ్రాయెల్, అమెరికాకు ఉన్నట్లు ఇరాన్‌కు సమర్థవంత వైమానిక దళం లేదని అన్నారు. ఇప్పటికే ఇరాన్ నావికా దళాన్ని నాశనం చేశామని అన్నారు. మూడు రోజుల్లో 24 ఇరాన్ నౌకలను తుడిచి పెట్టడంతో ఇరాన్ అధికారులు కాళ్ల బేరానికి వచ్చారని అన్నారు. అణు ఒప్పందంపై చర్చలు జరపడానికి సిద్ధంగా ఉన్నట్లు వారు తమతో చెప్పారని వెల్లడించారు. వారి విజ్ఞప్తిని తోసిపుచ్చామని, ఇప్పటికే ఆలస్యమైందని వారికి స్పష్టం చేసినట్లు ట్రంప్ తెలిపారు. టెహ్రాన్ రాజకీయ భవిష్యత్తును పునర్నిర్మించడానికి ఇరాన్ దౌత్యవేత్తలు తమకు సహకరించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తమతో ఒప్పందం కోసం క్యూబా కూడా వేచిచూస్తోందని ట్రంప్ తెలిపారు. కానీ ఆ దేశ ప్రభుత్వం అమెరికా జాతీయ భద్రతకు, విదేశాంగ విధానానికి తీవ్రమైన ముప్పుగా మారిందని పేర్కొన్నారు. ఇరాన్ పని ముగిసిన తర్వాత క్యూబా సంగతి చూస్తామని అన్నారు. అయితే అది ఎప్పుడనేది ఇప్పుడే చెప్పలేమని వ్యాఖ్యానించారు. పశ్చిమాసియాలో తమ ఆపరేషన్ ముగిసిన తర్వాత అమెరికా విదేశాంగ విధాన ప్రాధాన్యతలలో పలు మార్పులు చోటు చేసుకుంటాయని అన్నారు.


## బొత్సకు మళ్లీ అస్వస్థత... పరిస్థితి గమనించి సూచన చేసిన పయ్యావుల

అమరావతి: వైసీపీ సీనియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ మరోసారి అస్వస్థతకు గురయ్యారు. శాసనమండలిలో జరుగుతున్న చర్చలో భాగంగా ఆయన మాట్లాడుతుండగా అస్వస్థతకు లోనయ్యారు. సభలో ప్రసంగిస్తున్న సమయంలో బొత్స తీవ్రంగా ఇబ్బంది పడటాన్ని గమనించిన మంత్రి పయ్యావుల కేశవ్ వెంటనే స్పందించారు. బొత్స ఇబ్బందిని గుర్తించిన మంత్రి పయ్యావుల.. ప్రసంగాన్ని కాసేపు నిలిపివేసి, కూర్చుని విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ క్రమంలోనే అసెంబ్లీ అధికారులు వెంటనే వైద్యులను మండలికి పిలిపించారు. అక్కడికి చేరుకున్న వైద్య బృందం అసెంబ్లీ ఆవరణలోని డిస్పెన్సరీలో బొత్సకు పలు రకాల పరీక్షలు నిర్వహించింది. రక్తపోటు (బీపీ)లో హెచ్చుతగ్గుల కారణంగానే బొత్స అస్వస్థతకు గురయ్యారని డాక్టర్లు తెలిపారు. ప్రస్తుతం ఆయనకు విశ్రాంతి చాలా అవసరమని వైద్యులు స్పష్టం చేశారు. అస్వస్థత నేపథ్యంలో అసెంబ్లీ వైద్యులు.. బొత్సకు రెగ్యులర్ గా చికిత్స అందించే స్పెషలిస్ట్ డాక్టర్లతోనూ మాట్లాడారు. ప్రస్తుతం బొత్స ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. అయితే ముందస్తు జాగ్రత్తగా, మెరుగైన వైద్య చికిత్స కోసం బొత్సను హైదరాబాద్ కు తరలించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఇటీవలే బొత్స అనారోగ్య సమస్యలతో హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే.

## ఇది ఉత్తి దండగ ప్రచార పర్వం తప్ప మరొకటి కాదు
### కాంగ్రెస్ ప్రభుత్వ 99 రోజుల ప్రణాళికపై హరీశ్ రావు విమర్శలు

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'పై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం తాజాగా ప్రకటించిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ కేవలం ఉత్తి దండగ ప్రచార పర్వమని, ఇది ప్రజలను మభ్యపెట్టే మరో నాటకమని ఆయన ఎద్దేవా చేశారు. దాదాపు 800 రోజుల పాలనలో (రెండున్నరేళ్లు) చేసిందేమీ లేక, ఇప్పుడు ప్రజల దృష్టిని మరల్చేందుకే రేవంత్ రెడ్డి సర్కార్ ఈ కొత్త డ్రామాకు తెరతీసిందని ఆరోపించారు. గతంలో రెండుసార్లు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల నుంచి స్వీకరించిన లక్షలాది దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోక ఇంకా చెత్తబుట్టల్లోనే మగ్గుతున్నాయని హరీశ్ రావు విమర్శించారు. ఆ దరఖాస్తులకే దిక్కులేదని, ఇప్పుడు మళ్లీ పది వారాల పాటు పది రకాల కార్యక్రమాలంటూ ప్రజలను మోసం చేయడం సిగ్గుచేటన్నారు. అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీలు, పాలనా వైఫల్యాలు, కోట్లు కొల్లగొట్టేందుకు చేసిన స్కాముల నుంచి తప్పించుకునేందుకే ఈ 'డైవర్షన్ ప్లాన్' రచించారని మండిపడ్డారు. మీ పాలనలో సగం కాలం పూర్తయినా ఇంకా ఎన్ని రోజులు ప్రచారాలతో నెట్టుకొస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతుల దయనీయ స్థితిని ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. పంట కోతల సమయం వచ్చినా ఈ సీజన్ రైతు భరోసా ఇవ్వలేదని, గత సీజన్ పంట బోనస్ ఎగ్గొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం యూరియా కూడా సరఫరా చేయలేక అన్నదాతలను నడిరోడ్డు మీదకు ఈడ్చారని, నమ్మించి గొంతుకోసిన ఈ మోసాల గురించి ఇప్పుడు గ్రామసభల్లో రైతులకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. అలాగే యువతకు మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేశారని, జాబ్ క్యాలెండర్‌ను 'జాబ్ లెస్' క్యాలెండర్‌గా మార్చేశారని దుయ్యబట్టారు. మూసీ సుందరీకరణ పేరుతో లూటీకి ప్రాధాన్యత ఇస్తూ, నోటిఫికేషన్లను గాలికి వదిలేశారని విమర్శించారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు మూలనపడ్డాయని, ఇప్పుడు నైపుణ్య శిక్షణ అంటూ కొత్త పాట పాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి అంటూ ప్రభుత్వం పేర్లు గొప్పగా చెబుతున్నా.. వాస్తవానికి ఆసుపత్రుల్లో మందులు లేక, బడుల్లో వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్ రావు గుర్తుచేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేయడం, పారిశుద్ధ్యం నిర్వహించడం కనీస బాధ్యత అని, దానిని కూడా ఒక ఈవెంట్‌లా మార్చుకోవడం, గొప్పగా చెప్పుకోవడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. సోలార్ విద్యుత్, పర్యావరణం, డ్రగ్స్ నియంత్రణ వంటి అంశాలన్నీ కేవలం పత్రికల్లో పబ్లిసిటీ కోసమే తప్ప, ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని స్పష్టం చేశారు. పాలనను గాలికి వదిలి పబ్లిసిటీ గారడీలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు గ్రామ గ్రామాన ప్రజలు సిద్ధంగా ఉన్నారని హరీశ్ రావు హెచ్చరించారు.

# రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ



హైదరాబాద్: అంబర్‌పేట ఫ్లై ఓవర్ కింద సర్వీస్ రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న అడ్డంకులను తొలగించాలని కోరుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. గత ఏడాది మే నెలలోనే ఈ ఫ్లై ఓవర్‌ను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించినప్పటికీ, కింద సర్వీస్ రోడ్డు పూర్తికాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కిషన్ రెడ్డి తన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తయినా, భూసేకరణలో జాప్యం కారణంగా సర్వీస్ రోడ్డు పనులు నిలిచిపోయాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణకు సంబంధించి రూ. 2.54 కోట్ల పరిహారం ప్రభుత్వం చెల్లించినప్పటికీ, కొన్ని శక్తులు అడ్డుతగులుతున్నాయని తెలిపారు. తెలంగాణలో 2014 నుం ఇప్పటి వరకు 2,800 కిలోమీటర్ల జాతీయ రహదారులను నిర్మించామని... అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. రేవంత్‌రెడ్డి వ్యక్తిగతంగా చొరవ చూపి, జీహెచ్ఎంసీ, ఆర్అండ్‌బీ అధికారుల ద్వారా ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు.

## నేడు ఢిల్లీలో 110 దేశాల ప్రతినిధులతో సదస్సు...
### ఏపీ బ్రాండ్ ఇమేజ్‌పై సీఎం చంద్రబాబు ప్రజెంటేషన్

అమరావతి: ప్రపంచ వేదికపై ఆంధ్రప్రదేశ్ కీర్తిని మరోసారి చాటేందుకు, రాష్ట్రంలో అమలు చేస్తున్న వినూత్న పాలనా విధానాలను అంతర్జాతీయ సమాజానికి వివరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధమయ్యారు. దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జరగనున్న అత్యంత ప్రతిష్ఠాత్మక 'రైసినా డైలాగ్ 2026' సదస్సుకు ఆయన శనివారం హాజరుకానున్నారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ, అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ సదస్సులో సీఎం పాల్గొని, 'సాంకేతికత - సుపరిపాలన', భవిష్యత్ సవాళ్లు అనే అంశాలపై కీలక ఉపన్యాసం చేయనున్నారు.

ప్రపంచం దృష్టిని ఆకర్షించే వేదిక

ప్రపంచ రాజకీయాలు, అంతర్జాతీయంగా మారుతున్న ఆర్థిక వ్యవస్థపై చర్చించేందుకు అత్యున్నత వేదికగా 'రైసినా డైలాగ్'కు గొప్ప పేరుంది. 2016 నుంచి ఏటా నిర్వహిస్తున్న ఈ సదస్సు.. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన 'మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్' తరహాలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈసారి జరుగుతున్న 11వ ఎడిషన్ సదస్సులో దాదాపు 110 దేశాలకు చెందిన 2,700 మంది ప్రతినిధులు పాల్గొంటుండటం విశేషం. వివిధ దేశాల అధినేతలు, మంత్రులు, అత్యున్నత సైనిక అధికారులు, విధానకర్తలు, మేధావులు ఒకే వేదికపై గ్లోబల్ వ్యూహాలను చర్చించనున్నారు. ఈ ఏడాది ఈ సదస్సును సంస్కార, అన్వేషణ, సమన్వయం, పురోగతి అనే ఆసక్తికరమైన థీమ్‌తో నిర్వహిస్తున్నారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ ఈ సదస్సులో ప్రధాన ఉపన్యాసం చేయనున్నారు.

సీఎం పర్యటన వివరాలు

ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు రేపు (మార్చి 7) ఉదయం 10.50 గంటలకు విజయవాడ నుంచి విమానంలో ఢిల్లీకి బయల్దేరి వెళ్లనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ వేదికగా జరిగే 'రైసినా డైలాగ్ 2026' సెషన్‌లో పాల్గొంటారు. సదస్సు ముగిసిన అనంతరం ఆయన తిరిగి అమరావతికి పయనమవుతారు.

ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా ప్రసంగం

దేశంలోనే అభివృద్ధి పథాన నడుస్తున్న రాష్ట్రంగా ఏపీలో అమలు చేస్తున్న సుపరిపాలన, డిజిటల్ విప్లవం గురించి ముఖ్యమంత్రి తన ప్రసంగంలో సవివరంగా చెప్పనున్నారు. ప్రధానంగా రియల్ టైమ్ గవర్నెన్స్, డేటా ఆధారిత నిర్ణయాల ద్వారా సామాన్య ప్రజలకు పౌరసేవలను ఎంత వేగంగా, పారదర్శకంగా అందిస్తున్నారో వివరించనున్నారు. పాలనకు సాంకేతికతను జోడించి ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, సంపద సృష్టి, 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్' వంటి అంశాలపై తన సుదీర్ఘ అనుభవాలను అంతర్జాతీయ ప్రతినిధులతో పంచుకోనున్నారు. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ ఆవిష్కరణల కేంద్రంగా, అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న దార్శనిక నిర్ణయాలను ప్రపంచ దేశాల ముందు ఉంచనున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎకోసిస్టమ్, భారీ డేటా సెంటర్లు, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ, నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీ కారిడార్ల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సీఎం వివరించనున్నారు. పెట్టుబడులకు స్వర్గధామంగా ఏపీని మార్చేందుకు చేస్తున్న కృషిని, భవిష్యత్ ప్రణాళికలను ఈ వేదిక ద్వారా ప్రపంచానికి తెలియజేయనున్నారు.

## ఏపీలో 13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

మొదటి పేజి తరువాయి

రాబోయే 90 రోజుల్లోగా దీనికి సంబంధించి కఠినమైన చర్యలు తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. ఇక 13 నుంచి 16 ఏళ్ల వయసున్న పిల్లల విషయంలో ఎటువంటి ఆంక్షలు విధించాలనే దానిపై ప్రభుత్వం చర్చిస్తోందని చంద్రబాబు తెలిపారు. దీనిపై అందరితో చర్చించి, ఏకాభిప్రాయం కుదిరిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. యాదృచ్ఛికంగా, కర్ణాటకలోనూ 16 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియాను నిషేధిస్తున్నట్లు ఆ రాష్ట్ర సీఎం సిద్ధరామయ్య ఇదే రోజు ప్రకటించడం గమనార్హం. పాఠశాల విద్యార్థులను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేలా చట్టం తెచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని గత నెలలో హోంమంత్రి వంగలపూడి అనిత అసెంబ్లీకి తెలిపారు. దీనిపై మంత్రివర్గ ఉపసంఘం ఇప్పటికే రెండుసార్లు భేటీ అయ్యి, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను పరిశీలించింది. సోషల్ మీడియా మితిమీరిన వినియోగం వల్ల పిల్లల ఏకాగ్రత దెబ్బతింటోందని, వారి చదువుపై తీవ్ర ప్రభావం పడుతోందని ఐటీ మంత్రి నారా లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి అంతర్జాతీయ విధానాలను పరిశీలించేందుకు మెటా, గూగుల్, ఎక్స్ వంటి దిగ్గజ సంస్థలతో చర్చలు జరపనున్నట్లు లోకేష్ గతంలోనే తెలిపారు. మహిళలు, పిల్లలకు సోషల్ మీడియాను సురక్షితమైన వేదికగా మార్చడమే తమ లక్ష్యమన్నారు. మరోవైపు, వయసు ఆధారంగా సోషల్ మీడియా నియంత్రణపై జాతీయ విధానం తేవాలని కోరుతూ టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఇటీవల కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌కు వినతిపత్రం సమర్పించారు.

## కొన్ని దేశాలు మధ్యవర్తిత్వానికి ప్రయత్నిస్తున్నాయి

మొదటి పేజి తరువాయి

అని ఆయన ప్రకటించారు. ప్రాంతీయ శాంతికి తాము కట్టుబడి ఉన్నామని, అయితే ఇరాన్ ప్రజల శక్తిని తక్కువగా అంచనా వేసిన వారికి ఈ మధ్యవర్తిత్వం సరైన సమాధానం కావాలని ఆయన 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. తమ దేశ గౌరవాన్ని, సార్వభౌమత్వాన్ని కాపాడుకునే విషయంలో వెనక్కి తగ్గేది లేదని ఆయన తేల్చిచెప్పారు.

కొనసాగుతున్న ఇరాన్ ప్రతీకారం

అధ్యక్షుడి ప్రకటన ఒకవైపు ఉండగా.. క్షేత్రస్థాయిలో ఇరాన్ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇజ్రాయెల్ లక్ష్యంగా ఇరాన్ తన అత్యంత శక్తివంతమైన 'ఖొర్రమ్‌షహర్-4' బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిందని తస్నిమ్ వార్తా సంస్థ వెల్లడించింది. "ఆపరేషన్ ట్రూ ప్రామిస్-4"లో భాగంగా 22వ విడత దాడులు మొదలయ్యాయని, ఇవి నేరుగా ఇజ్రాయెల్ భూభాగంపై విరుచుకుపడుతున్నాయని ఇస్లామిక్ రెవెల్యూషన్ గార్డ్ కోర్ (ఐఆర్ జీసీ) తెలిపింది. మరోవైపు, లెబనాన్‌లోని సిడాన్ నగరంలో శుక్రవారం మధ్యాహ్నం ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో ఓ నివాస భవనం దెబ్బతిన్నట్లు జిన్హువా వార్తా సంస్థ నివేదించింది.

### విరుచుకుపడుతున్న అమెరికా 'ఎపిక్ ఫ్యూరీ'

మరోవైపు, ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా అమెరికా చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'ని మరింత ఉధృతం చేస్తున్నట్లు అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ప్రకటించారు. ఫ్లోరిడాలోని టాంపాలో ఉన్న సెంట్రల్ కమాండ్ ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఇరాన్ నావికాదళాన్ని, క్షిపణి కేంద్రాలను తమ దళాలు సమర్థంగా అడ్డుకున్నాయని తెలిపారు. "మేము ఈ పోరాటానికి సిద్ధంగా ఉన్నాం, విజయం సాధించే దిశగా వెళ్తున్నాం" అని ఆయన వ్యాఖ్యానించారు.

ఇరాన్‌కు భారీ నష్టం: అమెరికా ప్రకటన

ఈ ఆపరేషన్ ఆరో రోజుకు చేరుకుందని, ఇరాన్ మిలటరీ సామర్థ్యం గణనీయంగా తగ్గిందని అమెరికా సెంట్రల్ కమాండ్ చీఫ్ అడ్మిరల్ బ్రాడ్ కూపర్ వెల్లడించారు. గత 72 గంటల్లో టెహ్రాన్ పరిసరాల్లోని దాదాపు 200 లక్ష్యాలపై అమెరికా బాంబర్లు దాడులు చేశాయి. భూగర్భంలో దాచిన క్షిపణి లాంచర్లను ధ్వంసం చేసేందుకు బీ-2 బాంబర్ల ద్వారా 2000 పౌండ్ల బాంబులను జారవిడిచారు. ఇప్పటివరకు 30కి పైగా ఇరాన్ నౌకలను సముద్రంలో ముంచేశారు. ఇందులో రెండో ప్రపంచ యుద్ధ కాలం నాటి ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ పరిమాణంలో ఉన్న ఓ భారీ డ్రోన్ క్యారియర్ షిప్ కూడా ఉందని, అది ప్రస్తుతం మండుతోందని కూపర్ తెలిపారు. అమెరికా దాడుల ఫలితంగా ఇరాన్ నుంచి వచ్చే బాలిస్టిక్ క్షిపణి దాడులు 90 శాతం, డ్రోన్ దాడులు 83 శాతం తగ్గుముఖం పట్టాయని ఆయన వివరించారు. ఇరాన్ స్పేస్ కమాండ్‌కు సంబంధించిన మౌలిక సదుపాయాలను కూడా దెబ్బతీశామన్నారు. కేవలం ఇరాన్ దగ్గర ఉన్న ఆయుధాలను ధ్వంసం చేయడమే కాకుండా.. భవిష్యత్తులో వారు తిరిగి కోలుకోలేనంతగా క్షిపణి తయారీ పరిశ్రమను నేలమట్టం చేయడమే తమ తదుపరి లక్ష్యమని అమెరికా స్పష్టం చేసింది.

## కలరి మార్షల్ ఆర్ట్ ను ప్రయత్నించిన రాహుల్ గాంధీ...

మొదటి పేజి తరువాయి

కలిసి ప్రయత్నించి అందరినీ ఆకట్టుకున్నారు. కాలేజీ విద్యార్థులతో రాహుల్ ముచ్చటిస్తుండగా, కలరి విద్యను ప్రయత్నించమని ఒక విద్యార్థి కోరారు. దీనికి రాహుల్ వెంటనే అంగీకరించి, విద్యార్థులతో కలిసి కొన్ని ప్రాథమిక కలరి కదలికలు చేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. కలరిపయట్టు ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన మార్షల్ ఆర్ట్ అని, ఇది అన్ని యుద్ధ విద్యలకు 'తల్లి' వంటిదని అభివర్ణించారు. కేరళ సంప్రదాయాల్లో అపారమైన బలం, క్రమశిక్షణ, గ్రేస్ ఉన్నాయని ఆయన కొనియాడారు. కలరి అనేది శారీరక దృఢత్వం, ఫ్లెక్సిబిలిటీ, ఆత్మరక్షణల సమాహారమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు, మహాత్మా గాంధీ, శ్రీనారాయణ గురు సమావేశమై వందేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన శతాబ్ది ఉత్సవాల్లో రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాలు, అంతర్జాతీయ సంబంధాలు ఆందోళనకర దిశలో సాగుతున్నాయని విమర్శించారు.

## ఈ నెలాఖరు నాటికి నక్సలిజం పీడ విరగడవుతుంది

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ మార్చి నెలాఖరు నాటికి భారతదేశం మావోయిజం నుంచి పూర్తి విముక్తి పొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. గతంలోనే నిర్ణయించుకున్న లక్ష్యం ప్రకారం, దేశాన్ని నక్సలిజం రహితంగా మార్చే ప్రక్రియ తుది దశకు చేరుకుందని ఆయన వివరించారు. ముఖ్యంగా ఒకప్పుడు మావోయిస్టులు కలలుగన్న 'తిరుపతి నుంచి పశుపతి' వరకు రెడ్ కారిడార్‌ను నిర్మించాలనే కలలను భద్రతా దళాలు పూర్తిగా నాశనం చేశాయని కొనియాడారు. నక్సలిజం పీడను వదిలించడంలో సీఆర్‌పీఎఫ్, కోబ్రా బెటాలియన్ల అసాధారణ కృషిని అమిత్ షా ప్రశంసించారు. భద్రతా దళాల పటిష్ట వ్యూహాల వల్ల నక్సల్స్ ప్రభావం ఇప్పుడు చాలా తక్కువ ప్రాంతాలకు, అది కూడా కొన్ని మారుమూల ప్రాంతాలకే పరిమితమైందని పేర్కొన్నారు. అభివృద్ధికి అడ్డుపడుతూ, పాఠశాలలు, ఆసుపత్రులను ధ్వంసం చేసే మావోయిస్టుల పట్ల ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడదని ఆయన హెచ్చరించారు. ఆయుధాలు పట్టి అమాయకులను పొట్టనబెట్టుకునే వారికి ఆయుధాలతోనే సమాధానం చెబుతామని హోం మంత్రి కఠిన హెచ్చరికలు జారీ చేశారు. మావోయిజం వల్ల దశాబ్దాలుగా వెనుకబడిన గిరిజన ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి పరుగులు తీస్తోందని అమిత్ షా వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ వంటి మారుమూల ప్రాంతాల్లో ఇప్పుడు రోడ్లు, విద్యుత్, మొబైల్ కనెక్టివిటీ వంటి మౌలిక సదుపాయాలు వేగంగా అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. ఒకప్పుడు హింసకు నిలయంగా ఉన్న ఆ ప్రాంతాలు ఇప్పుడు అభివృద్ధికి చిహ్నాలుగా మారుతున్నాయని, గిరిజన బిడ్డలకు ఉపాధి, విద్యావకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

## విపక్షం లేకున్నా ఐదు కోట్ల ప్రజల కోసమే చర్చలు

అసెంబ్లీ సమావేశాల ముగింపు సందర్భంగా సభలో ఆయన ప్రసంగిస్తూ.. ప్రత్యర్థి పార్టీ సభకు గైర్హాజరై ప్రజా సమస్యలను గాలికొదిలేసినప్పటికీ, తాము మాత్రం ప్రజల ఆకాంక్షలే అజెండాగా ముందుకు సాగామని తెలిపారు. భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. రాష్ట్ర విభజన కష్టాలకు తోడు, గత పాలకుల విధ్వంస పాలన వల్ల తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను ఇప్పుడు ఇటుక ఇటుక పేర్చి పునర్నిర్మాణం చేసుకోవాల్సి వస్తోందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పక్షాలన్నీ పూర్తి సఖ్యతతో ఉన్నాయని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ సంపూర్ణ సహకారంతో రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని వివరించారు. గత ఎన్నికల్లో కూటమి నిలబెట్టిన అభ్యర్థుల్లో 94 శాతం మందిని ప్రజలు గెలిపించారని, ఇది తమపై జనం పెట్టుకున్న నమ్మకానికి నిదర్శనమని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.3.32 లక్షల కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, అభివృద్ధి, సంక్షేమాలను సమన్వయం చేస్తున్నామన్నారు. ప్రతిపక్షం తీరుపై సీఎం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తామని చెప్పడం రాజ్యాంగ విరుద్ధమని, ప్రజలు ఓట్లు వేస్తేనే అధికారం లేదా ప్రతిపక్ష హోదా వస్తాయని హితవు పలికారు. బాధ్యత గల పార్టీగా సభకు వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడకుండా తప్పించుకు తిరుగుతున్నారని విమర్శించారు.

## జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది: పవన్ కల్యాణ్

జగన్ పాలనలో జరిగిన 'ఆర్థిక విధ్వంసం' కారణంగా రాష్ట్రం దాదాపు 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపమని ఆయన కొనియాడారు. ఇన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, సామాజిక భద్రతా పెన్షన్ల కోసమే రూ. 33 వేల కోట్లు కేటాయించడం సీఎం చంద్రబాబు సాహసోపేతమైన నిర్ణయమని ప్రశంసించారు. గత ప్రభుత్వ హయాంలో అనాలోచిత విద్యుత్ కొనుగోళ్ల వల్ల డిస్కంలకు రూ. 12,250 కోట్ల నష్టం వాటిల్లిందని, విద్యుత్ సంస్థలు రూ. 1.29 లక్షల కోట్ల నష్టాల్లో కూరుకుపోయాయని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 'ట్రూడౌన్' పేరిట ఛార్జీలు తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించామని పవన్ చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం రూ. 9 లక్షల కోట్ల అప్పులను, రూ. 35 వేల కోట్ల పెండింగ్ బిల్లులను వదిలి వెళ్లిందని విమర్శించారు. ఇందులో ఇప్పటికే రూ. 25 వేల కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం చెల్లించిందని స్పష్టం చేశారు.

## కేరళలో ఎన్నికల ప్రచారం కోసం రేవంత్ సర్కార్ వందల కోట్లు తగలేస్తోంది

కోసం వందల కోట్ల రూపాయిల తెలంగాణ ప్రజాధనాన్ని అడ్వర్టైజ్‌మెంట్ల రూపంలో తగలేస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఖజానా ఒక 'ఏటీఎం'లా మారిందని దుయ్యబట్టారు. మహాలక్ష్మి పథకం కింద రూ. 2,500, తులం బంగారం, స్కూటీల హామీలను విస్మరించి, కేరళ పత్రికల్లో మాత్రం మహిళలను కోటీశ్వరులను చేశామని దొంగ ప్రచారం చేసుకుంటున్నారని హరీశ్ విమర్శించారు. ఏటా 2 లక్షల ఉద్యోగాల హామీ నెరవేర్చకపోగా, నోటిఫికేషన్ల కోసం అడిగే విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయిస్తున్నారని మండిపడ్డారు. ఇక్కడ వృద్ధులకు రూ. 4,000 పెన్షన్ ఇవ్వడానికి చేతులు రాని రేవంత్ రెడ్డికి... కేరళలో ఫుల్ పేజీ యాడ్స్ ఇవ్వడానికి కోట్లు ఎక్కడివని ప్రశ్నించారు. అబద్ధపు ప్రచారాల కోసం ఖర్చు చేసిన ప్రజాధనాన్ని కాంగ్రెస్ పార్టీ తిరిగి ప్రభుత్వానికి చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీకి కొర్రీలు పెట్టారని, రైతుబంధు ఆపేశారని, వరికి రూ. 500 బోనస్ ఇవ్వకుండా రైతుల పొట్టగొట్టారని ఆరోపించారు.

## తెలంగాణలో ముందుగానే ముదిరిన ఎండలు.. ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

సాధారణంగా మార్చి మూడో వారం తర్వాత పెరిగే ఎండల తీవ్రత, ఈసారి ఫిబ్రవరి రెండో వారం నుంచే మొదలైంది. ఈ ఏడాదిలో తొలిసారిగా నిన్న ములుగు జిల్లా మంగపేటలో గరిష్ఠంగా 39 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్ అర్బన్, ధర్మపురి, ఖమ్మం అర్బన్‌లలోనూ 38.9 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. గత రెండ్రోజులుగా రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కన్నా 2.2 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ రాబోయే రోజులకు సంబంధించి కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఇవాళ రాష్ట్రంలోని 6 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ దాటే అవకాశం ఉందని అంచనా వేసింది. దీంతో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. మిగిలిన 27 జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు ప్రకటించారు.

## అందుకే మాదిగల వైపు నిలబడ్డా

మొదటి పేజి తరువాయి

తెలంగాణ పునర్నిర్మాణంలో మాదిగల భాగస్వాములు కావాలి. ప్రజల జీవితాల్లో మార్పు రావాలన్న బలమైన ఆకాంక్షతో 2023 ఎన్నికల్లో కష్టపడి ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. 2023 లో మా దగ్గర అధికార యంత్రాంగం, అక్రమ సంపాదన లేదు.. చాలా కాలం నుంచి ఎస్సీ వర్గీకరణ అంశం నలుగుతోంది. పోరాటంలో కొంత మంది ప్రాణాలు కూడా పోయాయి. ఎలా అయితే సాధించుకోవాలన్న తపనతో కొందరు ప్రాణ త్యాగాలు చేశారు. ఎన్నో చిక్కుముడులు, కమిషన్లు,తర్జనభర్జనలు జరిగాయి. 20 ఏళ్ల నుంచి ఈ సమస్యను ప్రత్యక్షంగా నేను చూస్తూ వస్తున్నాను. మీరు కొట్లాడిన ప్రతి సందర్భంలో నా చేతనైనా సాయం చేస్తూ వచ్చాను. క్రిష్ణ మాదిగ, సతీష్ మాదిగ నా దగ్గరకు వచ్చినప్పుడు చేతనైన సాయం చేసి అండగా నిలిచాను. అసెంబ్లీలో వాయిదా తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు ఆనాటి పాలకులు సంద్ర వెంకటవీరయ్య, సంపత్ కుమార్ తో పాటు నన్ను బయటకు గెంటివేశారు. నాకు మహాభారతంలో కర్ణుడు, బార్బరీకుడు అనే పాత్రలు ఇష్టం. కర్ణుడికి అవమానం జరిగినప్పుడు పోరాటం చేశారు.. మిత్రధర్మాన్ని నెరవేర్చాడు. నేను కూడా మిత్రధర్మాన్ని నిర్వర్తించాను.. మాదిగలకు నేను అండగా నిలబడ్డాను. నా శక్తి ఉన్నంతవరకూ మీకు సాయం చేస్తాను' అని సీఎం రేవంత్ తెలిపారు

### అసెంబ్లీలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారు

అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం వాస్తవ విరుద్ధమైన 'కాకి లెక్కలు' చెబుతూ కాలయాపన చేస్తోందని వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మండిపడ్డారు. వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేయమంటే, కూటమి నేతలు 'సూపర్ స్కామ్'లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదిక ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిందని పేర్కొన్నారు.అసెంబ్లీలో అధికార పార్టీ సభ్యులు మత విద్వేషాలను రెచ్చగొట్టేలా మాట్లాడటం దురదృష్టకరమని, అటు మండలి చైర్మన్‌ను మతం పేరుతో అవమానించడం అత్యంత హేయమైన చర్య అని ధ్వజమెత్తారు.

## కాంగ్రెస్‌ది ప్రతీకార పాలన

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఎస్సీ, ఎస్టీ ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్?ది ప్రజా పాలన కాదు.. ప్రతీకార పాలన అని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీలకు ఇచ్చిన హామీల అమలు గురించి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఎలాంటి ప్రయోజనం కలుగలేదని విమర్శించారు. చేవెళ్ల డిక్లరేషన్‌లో భాగంగా ఎస్సీలకు రూ.12లక్షల ఆర్థిక సహాయం, ప్రభుత్వ కాంట్రాక్టర్లో 18శాతం వాటా వంటి హామీలు ఇచ్చిన వాటిలో ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. రాష్ట్రప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నమేనని విమర్శించారు. ఇప్పటికే అధికారులు చేసే సాధారణ పనులనే కొత్త కార్యక్రమంగా ప్రకటించడం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు.

అఖండ భూమి

ఆదివారం 08-03-2026

# వెల్దుర్తిలోఎక్సలెంట్ ఎక్స్ ఫో




**వెల్దుర్తి మార్చి 07 (అఖండ భూమి) :** కర్నూలు జిల్లా వెల్దుర్తి పట్టణంలోని శ్రీ విద్యానికేతన్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులు ఎక్సలెంట్ ఎక్స్ ఫో ను ప్రదర్శించారు విద్యార్థులు తమలోని ప్రతిభను మరియు వారి యొక్క సృజనాత్మకతను ఎక్స్ఫో ద్వారా వ్యక్తపరిచారు. ఈ ఎక్స్ఫో కార్యక్రమం గత రెండు రోజులుగా శ్రీ విద్యానికేతన్ పాఠశాల నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ హరనాథ్, కరస్పాండెంట్ రమణాచలం, కోఆర్డినేటర్ శ్రీ లక్ష్మీ నారాయణ , సైన్స్ ఉపాధ్యాయుడు శ్రీ పి. నాగశేషుడు మరియు పాఠశాల బోధన సిబ్బంది పాల్గొన్నారు. హరనాథ్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ఎవరు ఆపలేరు ప్రతి ఒక్కరిలోనూ ఏదో ఒక రకమైనటువంటి ప్రతిభ అనేది ఉంటుంది దానిని వెలికి తీయాలని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. రమణాచలం మాట్లాడుతూ ప్రతిభా అనేది ఎవరి సొత్తు కాదు అన్నింటిలోనూ ముందుండి పోరాడాలని ఎన్నో విధానాలు అయినా విద్యార్థులకు తెలియజేశారు. సైన్స్ ఉపాధ్యాయుడు పి. నాగశేషుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలోనూ ఒక టాలెంట్ ఉంటుంది ఆ టాలెంట్ ను అవసరమయ్యే విధంగా ఉపయోగించుకోండి చెడు అలవాట్లకు దూరంగా ఉండండి అని నినాదం ఆయన ఎక్స్ పో కార్యక్రమంలో ఆయన తెలియజేశారు మరియు ప్రతి సబ్జెక్టులోనూ మంచి టాలెంటెడ్ తో చదువుకొని భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. ఈ రోజుతో శ్రీ విద్యానికేతన్ ఉన్నత పాఠశాల నందు ఎక్సలెంట్ ఎక్స్ ఫో కార్యక్రమం ముగిసింది.

# రెండువందల జామ్ చెట్లు దగ్ధం




**వెల్దుర్తి మార్చి 07 ( అఖండ భూమి) :** వెల్దుర్తి మండల పరిధిలోని సూదేపల్లె గ్రామానికి చెందిన రైతు మాదిగ పెద్ద మాదన్నకు చెందిన అదే గ్రామ రెవిన్యూ పరిధిలోని తోటలో 200 జామ చెట్లు దగ్ధమయ్యాయి. శనివారం తోటకు వెళ్లిన రైతు దాదాపు 200 చెట్లు కాలిపోయి, మరిన్ని కాలిపోతూ గమనించాడు. చుట్టపక్కల రైతులు, కుటుంబ సభ్యులతో కలిసి నిప్పును ఆర్పి మిగిలిన చెట్లను. కాపాడుకున్నాడు. రెండేళ్ల క్రితం ఎస్ఆర్ఈజీఎస్ క్రింద సర్వేనెంబరు 170–బి6లోని తన రెండున్నర ఎకరాలలో 300 చెట్లను నాటుకున్నాడు. కంటి పాపలా పెంచుకున్నాడు. ప్రస్తుతం మంచి కాపులో ఉన్న చెట్లు కాలిపోవడంతో దిగుబడి పోయి, చెట్లు పోయి తీవ్ర ఆర్థిక నష్టంతోపాటు మానసిక వేదనకు గురి చేసినట్లు రైతు వాపోయాడు. గుర్తుతెలియని దుండగులు పంట దిగుబడిపై కంటగింపుతో అగ్గిరాజేసి ఉంటారని ఆరోపించాడు.

# నూతన ఎస్సై ను కలిసిన వీరాయపాలెం, వీరభద్రాపురం టీడీపీ నాయకులు



**యర్రగొండపాలెం మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలం పోలీస్ స్టేషనుకు కొత్తగా వచ్చిన బాధ్యతలు చేపట్టిన ఎస్సై దేవకుమార్ ను మర్యాద పూర్వక కలసి శాలువా, పూలదండతో ఘనంగా సత్కరించిన వీరాయపాలెం, వీరభద్రాపురం టీడీపీ నాయకులు

# గంగిరెడ్డి పాలెం గ్రామంలో పెస్టిసైడ్స్ వాడకుండా పండిస్తున్న బొప్పాయి పంటలు



**మాచవరం మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం గంగిరెడ్డి పాలెం గ్రామంలో రైతులు ప్రకృతి వ్యవసాయంలో భాగంగా పురుగుమందుల వాడకాలు లేకుండా బొప్పాయి పంటను సాగు చేస్తున్నారు. గ్రామానికి చెందిన గొల్లపల్లి శ్రీనివాసరావు అనే రైతు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తన బొప్పాయి తోటలో పురుగుమందులు రసాయనక మందులు వాడకుండా జీవామృతం పుల్లటి మజ్జిగ ను ఉపయోగించి తక్కువ రకం మోతాదు ఎరువులతో ఈ పంటలు పండిస్తున్నామన్నారు అధిక లాభాలు రాకపోయినా నష్టం మాత్రం ఉండదని తక్కువ పెట్టుబడితో జీవనం కొనసాగుతుందని రైతు శ్రీనివాసరావు అన్నారు., ప్రతిరోజు బొప్పాయి తోటల వద్ద ఈ బొప్పాయి కాయలను అమ్మకాలు జరుపుకున్నామన్నారు

# కాట్రావులపల్లి గ్రామంలోౖాజజ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర “రచ్చబండ” కార్యక్రమం




**మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** 60 శాతం కేంద్ర నిధులు ఇచ్చే ఎదీ గ్రామ్ చట్టం వద్దు... 100% కేంద్ర నిధులు ఇచ్చే మహాత్మా గాంధీ జాతియ ఉపాధి హామీ పథకాన్నె కొనసాగించాలని రాష్ట్రవ్యాప్తంగా రాయలసీమ నుండి ఉత్తరాంధ్ర వరకు ౖాజజ అధ్యక్షురాలు, రాజన్న ముద్దుబిడ్డ శ్రీమతి వైయస్ షర్మిల రెడ్డి చేపట్టిన “”ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర” కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో మార్చి 13 తేదీన జరిగే రచ్చబండ సభా ప్రదేశాన్ని ఐజజ అధ్యక్షులు మాదేపల్లి సత్యానందరావు జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివగణేష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాదేపల్లి సత్యానందరావు, మరోతి శివగణేష్ లు మీడియాతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో అధిక శాతం బడుగు బలహీన వర్గాలకు జీవనాధారమైన “మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని”పరిరక్షించేందుకు పిసిసి అధ్యక్షులు శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి గారు చేపట్టిన “ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర” కార్యక్రమం కాట్రావుపల్లి గ్రామంలో జరిపించ తలపెట్టామని, ఉపాధి హామీ కూలీలు మరియు ప్రజల వివిధ బాదసాధకాలను వినేందుకు రాజన్న బిడ్డ షర్మిలమ్మ ఈనెల 13వ తారీఖున కాట్రావులపల్లి గ్రామానికి విచ్చేసి రచ్చబండ కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలియజేశారు. మీడియా మిత్రులందరూ కార్యక్రమం జయప్రదం అయ్యేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు జగ్గంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వత్సవాయి సత్యనారాయణ రాజు అనే బాబు, ఏపీ సి సి జనరల్ సెక్రెటరీ డాక్టర్ నక్క సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గం బ్లాక్ వన్ అధ్యక్షులు చంద్రమౌళి వెంకటరత్నం అనే చిన్నారి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు గొంప కొండబాబు యాదవ్, కాకినాడ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మొయ్యటి సూర్యప్రకాష్ రావు, డిసీసీ ఉపాధ్యక్షులు కొప్పన కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫెర్సీ స్వరూప చిత్రపటానికి నివాళులు అర్పించిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** స్థానిక ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ జాన్ డేవిడ్ కుమార్తె, వేద స్కూల్ డైరెక్టర్ పెర్సీ స్వరూపా శ్రీగిరి (డాలీ పాప) ఇటీవల స్వర్గస్తులైనారు.నేడు పట్టణంలోని విశ్వనాథ్ సెంటర్లో గల నిరీక్షణ హోమ్‌లో ఆమె చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని కోరుతూ తమ ప్రగాఢ సానుభూతి మరియు సంతాపాన్ని తెలియజేసిన మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

# పసుమర్రు గ్రామాభివృద్ధిపై దృష్టి పెట్టండి. ఆటోనగర్ అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి : ప్రత్తిపాటి

పసుమర్రు ప్రజల తాగునీటి అవసరాలకు బొప్పూడి లిఫ్ట్ నుంచి స్థానిక చెరువును నీటితో నింపండి.

ఆటోనగర్ కార్మికులు లేవనెత్తిన సమస్యలు రోజుల వ్యవధిలో పరిష్కారం కావాలి.

సంకురాత్రి పాడు గ్రామాభివృద్ధి పనులపై ప్రతిపాదనలు సిద్ధం చేయండి.

ప్రజాసమస్యల పరిష్కార వేదికలో మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** పసుమర్రు ప్రజల తాగునీటి అవసరాల నిమిత్తం, వేసవిలో ఎదురయ్యే నీటిఎద్దడి దృష్ట్యా ఇప్పుడే గ్రామంలోని చెరువును నీటితో నింపాలని, బొప్పూడి లిఫ్ట్ నుంచి నీటిని తరలించేలా చూడాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆర్ డబ్ల్యూఎస్, పంచాయతీ అధికారులకు సూచించారు. శనివారం ఆయన తన నివాసంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహించి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పసుమర్రు గ్రామస్తులు ప్రత్తిపాటిని కలిసి గ్రామాభివృద్ధి, ఇతర సమస్యలు తెలియచేస్తూ వినతిపత్రం అందించారు. వారి వినతిని పరిశీలించిన ప్రత్తిపాటి.. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారుల్ని ఆదేశించారు. తాగునీటి సమస్య లేకుండా గ్రామంలోని చెరువును వెంటనే నీటితో నింపాలని పంచాయతీ, ఆర్ డబ్ల్యూఎస్ సిబ్బందికి సూచించారు. సీఎస్సార్ నిధులతో ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతామని ఈ సందర్భంగా ప్రత్తిపాటి గ్రామస్తులకు హామీ ఇచ్చారు.



### ఆటోనగర్ సమస్యల్ని రోజుల వ్యవధిలో పరిష్కరించండి..

ఆటోనగర్ కార్మికులకు స్థానికంగా కేటాయించిన ప్లాట్లలో కొలతలు తేడాలున్నాయని, హద్దులు సరిగా లేనందున సమస్యలు వస్తున్నాయని, రెండో ఫేజ్ లో రోడ్లు , కాలువలు నిర్మించాల్సి ఉందని, నీటి అవసరాలకోసం బోర్లు వేయించాలని, ఆటోనగర్ ప్రవేశంలో ప్రత్యేక స్వాగతద్వారం (ఆర్చి) నిర్మించాలని స్థానిక కార్మికులు ప్రత్తిపాటిని కోరారు. తాము ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలియచేస్తూ వారు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. వారి విజ్ఞప్తిపై స్పందించిన ప్రత్తిపాటి ప్లాట్ల హద్దుల సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టాలని మండల సర్వేయర్ ప్రసాద్ కు సూచించారు, ఆటోనగర్ లో బోర్లు వేయాలని ఆసిస్ట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధుల్ని కోరాకు. ప్రత్తిపాటి విజ్ఞప్తిపై వారు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే బోర్లు వేస్తామని చెప్పారు. ఆర్చి నిర్మాణం.. రోడ్లు, కాలువల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి, స్థానిక మున్సిపాలిటీ, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నరసింహారావులకు సూచించారు.



ఆటోనగర్ కార్మికులు చెప్పిన సమస్యలన్నీ రోజుల వ్యవధిలోనే పరిష్కారం కావాలన్నారు.

### తాగునీటి సమస్యలు ఈ ఏడాది పునరావృతం కాకూడదు..

పట్టణ ప్రజల నుంచి వచ్చిన వినతులు పరిశీలించిన ప్రత్తిపాటి.. చిన్నచిన్న సమస్యలను యంత్రాంగం అశ్రద్ధ చేయడం తగదని, మంచినీరు, రోడ్లు, పారిశుధ్య నిర్వహణా లోపాలు వంటి వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని స్పష్టంచేశారు. మున్సిపల్ సిబ్బంది పట్టణ ప్రజల తాగునీటి సమస్యపై వెంటనే దృష్టి సారించాలని, గతేడాది తలెత్తిన నీటిసరఫరాలో ఏర్పడిన లోపాలు మరలా ఈ ఏడాది ఎక్కడా పునరావృతం కాకూడదని ప్రత్తిపాటి ఆదేశించారు.నాదెండ్ల మండలం సంకురాత్రి పాడు గ్రామంలో సీసీరోడ్లు, ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని, శ్మశానికి వెళ్లే దారిలో వాగుపైన రూ.22 లక్షలతో నిర్మించే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు ప్రత్తిపాటికి వినతిపత్రం అందించారు. గ్రామస్తులు చెప్పిన అభివృద్ధి అంశాలపై వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.

# ప్రత్యర్థులు ఐదేళ్లలో ఎన్నో అడ్డంకులు సృష్టించినా 33 కోట్లరూపాయల అభివృద్ధిపనులు ముందుకు సాగాయి శాసనసభ్యులు గొల్లపల్లి



**యానం మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** శాసనసభ్యుడు హోదాలో ఎమ్మెల్యే లాడ్,నామినేటెడ్ ఎమ్మెల్యే లాడ్, సి.ఎస్.ఆర్ వంటి విభాగాలు ద్వారా కోట్లాది రూపాయలు సాధించినా ఆ నిధులతో పలు ప్రాంతాల్లో రోడ్లు,డ్రైన్ లు,భవనాలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేశానని యానాం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ పేర్కొన్నారు.నేను మంత్రివంటి ఉన్నత స్థానంలో లేనప్పటికీ కేవలం ఒక శాసనసభ్యుడిగా ఈ 5 సంవత్సరాల్లో యానాం నియోజవర్గానికి అన్ని నిధులు కలిపి సుమారు 33 కోట్ల రూపాయల నిధులు సాధించ గలిగానని అన్నారు.ఆకర్షిత పనులవంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వకుండా కేవలం ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలైన రోడ్లు, డ్రైన్లు,విద్యుత్, తాగునీరు,వ్యవసాయ రంగానికి సాగునీరు వసతి,విద్య తదితర రంగాలకు ప్రాధాన్యతను ఇచ్చానని గొల్లపల్లి తెలిపారు.పుదుచ్చేరిలో మిగిలిన నియోజకవర్గాలతో పోలిస్తే నేను ఎక్కువగానే నిధులు సాధించ గలిగానని భావిస్తున్నట్లు తెలిపారు.శనివారం యానాం నియోజకవర్గ పరిధిలో 1 కోటి 12 లక్షలతో చేపట్టే పనులకు గొల్లపల్లి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా కురసాంపేటలో 3 లక్షల 54 వేలతో చేపట్టే రోడ్డు–డ్రైనేజీ నిర్మాణంకు ,7 లక్షల 33 వేలతో చేపట్టే రహదారి నిర్మాణంకు, 6 లక్షల 99 వేలతో గోపాల్ నగర్ సమీపంలో సంతోష్ నగర్ లో అసంపూర్తిగా మిగిలిన రోడ్డు నిర్మాణం కు, 13 లక్షల 25 వేలతో బ్రహ్మానంద నగర్ లో మొదటి వీధి రోడ్డు నిర్మాణంకు, 9 లక్షల 10 వేలతో యర్రగార్డెన్ లో స్విమ్మింగ్ పూల్ గేట్ సమీపంలో రోడ్డు కు, 9లక్షల 14 వేలతో ఫెర్రీ లో దివ్యంగుల స్కూల్ రోడ్డు కు,7లక్షల 76 వేలతో కనకాలపేటలో రహదారి నిర్మాణంకు, 15 లక్షల 43 వేలతో సాయిబాబా ఆలయం సమీపంలో రహదారులు డ్రైన్లు నిర్మాణంకు,6 లక్షల 68 వేలతో కనకాల పేట వాటర్ ట్యాంక్ రహదారిలో రోడ్లు డ్రైన్లు నిర్మాణం కు, కనకాలపేటలో యర్రం శెట్టి చక్రం ఇంటి సమీపం నుంచి సిమెంట్ రోడ్డు నిర్మాణంకు,పోలేరమ్మ నగర్ లో 7 లక్షల 96వే లతో చేపట్టే సి.సి రోడ్డు డ్రైన నిర్మాణంకు,గిరి కాలనీలో 30 లక్షలతో చేపట్టే రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి,కనకాల పేటలో కళ్యాణ మండపం వద్ద 20 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా పనులశాఖ ఇంజనీర్లు మున్సిపల్అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ శంఖవరం ప్రాజెక్ట్ పరిధిలో అంగన్వాడీ సిబ్బందికి వైద్య పరీక్షలు

మహిళా సాధికారతపై “సైకిల్”పై అవగాహన ర్యాలీ

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 2 నుండి 20 వరకు కార్యక్రమాలు



**రౌతులపూడి మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** శంఖవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ పర్వత వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో రౌతులపూడి మండలం పరిధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 2 నుండి 20 వ తేదీ వరకు జరగనున్న కార్యక్రమాల్లో భాగంగా శనివారం రౌతులపూడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళల చట్టాలు,ఆడపిల్లల చదువు,కెరీర్ గైడెన్స్,మహిళా సాధికారత విషయాలపై విద్యార్థినీలతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు.మహిళల గౌరవం,మానవత్వం, భద్రతపై నినాదాలు చేస్తూ వారు ప్రజల్లో చైతన్యం కల్పించారు.అలాగే రౌతులపూడి సామాజిక ఆరోగ్య కేంద్రంలో,శంఖవరం,పెదమల్లాపురం,శాంతి ఆశ్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అంగన్వాడీ కార్యకర్తలకు,ఆయాలకు వైద్య పరీక్షలు చేశారు.అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వడమే కాకుండా బిపి,షుగర్ ఉన్నవారికి ఈసీజీ పరీక్షలు చేసి తగు జాగ్రత్తలు సూచించారు.ఆరోగ్యపరంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్నా అశ్రద్ధ చేయకుండా వెంటనే పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు.ఈ కార్యక్రమంలో రౌతులపూడి ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి,శంఖవరం పిహెచ్సి వైద్యులు డాక్టర్ సాయి మోహన్ రెడ్డి,డాక్టర్ రవి శంకర్,పెదమల్లాపురం పిహెచ్సి వైద్యులు డాక్టర్ సౌమ్య,అంగన్వాడీ సూపర్వైజర్ నాగమణి,అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# తాడి వారి వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి గొల్లపల్లి,డాక్టర్ చల్లా.



**ఆలమూరు,మార్చి 7(అఖండ భూమి న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, భారతి దంపతుల దివ్య ఆశీస్సులతో శనివారం రావులపాలెం సి ఆర్ సి లో తాడి విజయ భాస్కర రెడ్డి,విజయలక్ష్మి దంపతుల ఏకైక కుమార్తె చిరంజీవి లక్ష్మి సౌభాగ్యవతి లక్ష్మీ విహారిక–నాగేంద్ర మణికంఠ రెడ్డి ల వివాహం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి దీవించిన మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు, రావులపాలెం ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు కర్రి నాగిరెడ్డి.ఈ కార్యక్రమంలో ఎలుగుబంటి సాయిబాబా, వాసంశెట్టి సాయిబాబా,ఆలమూరు పంచాయితీ బోర్డు మెంబర్లు ఎలుగుబంటి బూరయ్య,ఎరుకొండ గణేష్,లంకె వెంకటరెడ్డి,శ్రీ భట్టి విక్రమార్కేశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ చైర్మెన్ శ్రీపతి వీర్రాజు,ఆచంట సాయి,ప్రముఖ వ్యాపారవేత్త వెత్సా శ్రీనివాసు,నార్గని వీరబాబు,నార్గని సెంథిల్ కుమార్,గుబ్బల దుర్గా ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. ఏడి. శ్రీ కృష్ణదేవరాయలు



**మాచవరం మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** అన్ని గ్రామాల రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయ ఏడి మాచవరం మండలం స్పెషల్ ఆఫీసర్ శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రైతులు ఈ పంట నమోదు చేసిన రైతుల యొక్క జాబితాను ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో రైతుల జాబితాను తెలియజేస్తున్నామని ఈ జాబితాలో రైతుల పేర్లు తప్పుగా ఉన్న మీరు వేసిన పంట కాకుండా వేరే పంట నమోదైన వెంటనే రైతు సేవ కేంద్రంలో మీ ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ తో జతపరిచి తిరిగి మరల నమోదు చేసుకోవచ్చు అన్నారు ఈ అవకాశాన్ని రైతుల వినియోగించుకోవాలని ఏడీ శ్రీకృష్ణదేవరాయలు కోరారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్లను పంపిణీ చేసిన క్షత్రియ యూత్ ఫెడరేషన్ కమిటీ సభ్యులు నంబూరి సీతారామరాజు




**మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** ప్రతి ఒక్కరూ పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి మంచి పేరు తెచ్చుకోవాలని ఐ. పోలవరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు అన్నారు. ఐ పోలవరం మండలం శ్రీ వేగిరాజు నారాయణరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైదరాబాద్ క్షత్రియ యూత్ ఫెడరేషన్ (కేవైఎఫ్) కమిటీ సభ్యులు నంబూరి సీతారామరాజు ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా కిట్లను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో ఎటువంటి ఒత్తిడికి లోని కాకుండా పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలన్నారు. సుమారు 80 మంది పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్, క్యాంపస్ బాక్స్, పెన్న్ ల కిట్లను అందజేసారు. ఈ సందర్భంగా కేవైఎఫ్ సేవలను పలువురు వక్తలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కెవి రమణమూర్తి, ఉపాధ్యాయులు దంగుడు బియ్యం నారాయణరావు , కేవైఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ ఉత్తమ సాగు పద్ధతులపై రాజపూడిలో రైతులకు అవగాహన సదస్సు



**కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం రాజపూడి గ్రామంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ పెద్దాపురం వారి ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా పతంజలి ఫుడ్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (డి. జి. మ్ ) ఎ.యస్ ప్రకాష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ చాలా అనుకూలమైన లాభదాయకయమైన పంట అని, సమగ్ర యాజమాన్య పద్ధతులు మరియు ఫెర్టిగేషన్ ఉపయోగించినట్లాయితే అధికాలాభాలు పొందవచ్చు అని తెలిపారు.హార్టికల్చర్ ఆఫీసర్ ఎ శ్రీవల్లి ఆయిల్ పామ్ సాగు పై ప్రభుత్వ ఇస్తున్న మొక్క రాయితీలు, డ్రిప్ సబ్సిడీ, అంతర పంటలు గురించి వివరించడం జరిగింది.తరువాత టెక్నికల్ ఫీల్డ్ ఆఫీసర్ సి.హెచ్ దుర్గా ప్రసాద్ ఆయిల్ పామ్ లోని యాజమాన్యం, యంత్రికరణ పద్ధతులు,చీడ పీడలు,తెగుళు ౣ,మల్చింఛ్, గెలల నాణ్యత, పెర్టిగేషన్ తదితర విషయాలపై అవగాహనా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో రైతులు,డి.మ్ వై శ్రీనివాస్,క్లస్టర్ ఆఫీసర్ జె చక్రబాబు, క్లస్టర్ ఇంచార్జ్ కె రామకృష్ణ , సూపెర్వైసర్ పి.శివ,జి.తమ్మారావు, ఆర్. గణేష్ , వి రాజా, మరియు ఇతరులు పాల్గొనడం జరిగింది.

# రైసినా డైలాగ్..2026 సదస్సులో పాల్గొన్న నంద్యాల జిల్లా ఎం.పి డాక్టర్,బైరెడ్డి.శబరి..!!




**నందికొట్కూరు మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జరుగుతున్న అత్యంత ప్రతిష్టాత్మక రైసినా డైలాగ్--2026 సదస్సులో ఆంధ్ర రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా.చంద్రబాబు నాయుడుతో పాటు నంద్యాల జిల్లా ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి పాల్గొన్నారు.

# డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య....!!

**నందికొట్కూరు మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** విజయవాడ(మంగళగిరి)లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని నందికొట్కూరు నియోజకవర్గం శాసనసభ్యులు గిత్త.జయసూర్య అసెంబ్లీ చాంబర్లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి వివరించారు.అలాగే కొణిదెల గ్రామంలో డిప్యూటీ సీ.ఎం రూ 50 లక్షల సొంత నిధులతో 90 వేల లీటర్ల సామర్థ్యం ఉన్న ఓవర్హెడ్ నీటి ట్యాంకు నిర్మాణం పూర్తయిన సందర్భంగా డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్ ని ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ఆహ్వానించారు.అంతేకాకుండా కొణిదెల గ్రామానికి పల్లె పండుగ 1.0 లో రూ.20 లక్షలకు పైగా వెచ్చించి 3 అంతర్గత రోడ్లు పల్లె పండుగ 2.0 లో రూ.45 లక్షలతో చేపట్టిన 7 సి.సి.రోడ్ల పనులు పురోగతిలో ఉన్నవి అని ఎమ్మెల్యే తెలిపారు.అదే విధంగా జిల్లా పరిషత్తు స్కూలు నుంచి పగిడ్యాల మండల పరిధిలోని లక్ష్మాపురం వరకు 5 కి.మీ.మేర బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.4 కోట్లు,పంచాయతీ రాజ్ నిధులు రోడ్డు నుంచి గ్రామం వరకు రోడ్డు పునరుద్ధరణకు రూ.45 లక్షలు మంజూరు చేయాల్సిందిగా ఎమ్మెల్యే కోరడం జరిగింది.అలాగే పంచాయతీ రాజ్ సంబంధించిన నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలో చాలా రోడ్లు అభివృద్ధికి నోచుకోలేక,నిర్లక్ష్యానికి గురయ్యాయి అని కనీసం రోడ్ల మరమ్మత్తు పనులు కూడా గత ప్రభుత్వం చేపట్టకపోవడంతో అనేక గ్రామాలలో రోడ్లు చాలా అధ్వాన పరిస్థితుల్లో ఉన్నాయి అని వర్షాలకు నియోజవర్గంలోని గ్రామీణ ప్రాంతాల రోడ్లన్నీ దెబ్బతిన్నాయి అని ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ తరపున రోడ్ల మరమ్మతుకు,కొత్త రోడ్ల నిర్మాణానికి అధిక నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరడం జరిగింది.అంతే కాకుండా కొత్తపల్లి మండలం శివపురం గ్రామం నల్లమల్ల ఫారెస్ట్ పరిధిలో వెలిసినటువంటి కొలనుభారతి సరస్వతి అమ్మవారి గుడికి వెళ్ళుటకు బీటీ రోడ్డుకు మరియు విద్యుత్ సౌకర్యానికి మరియు జూపాడు బంగ్లా మండలం పారమంచాల గ్రామం నుంచి మిడుతూరు మండలం బరక సంజరాయుడు వరకు గతంలోనే అనుమతి ఇచ్చిన బీటి రోడ్డుకు ఫారెస్ట్ అధికారులు ఆటంకం కలిగిస్తున్నారు.కావున మానవత్వ దృక్పథంతో మా నియోజకవర్గంలో ఉన్న గుళ్ళు కు రహదారులకు నిర్మించుటకు సహకరించవలసిందిగా డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్ కి విన్నపించారు.సమస్యలన్నిటిపై డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే నందికొట్కూరు నియోజకవర్గం సమస్యలపై,అభివృద్ధి పనులకు పూర్తి సహకారం అందిస్తామని,సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అంతేకాకుండా నిధుల మంజూరు,రోడ్డు పనులు,స్థానిక



సమస్యలపై త్వరలోనే చర్యలు చేపడతామని స్వయంగా కొణిదెల గ్రామాన్ని డిప్యూటీ సీ.ఎం సందర్శిస్తాను అని భరోసా ఇచ్చారు.నందికొట్కూరు నియోజకవర్గ నిధులు,సమస్యలపై సానుకూలంగా స్పందించినందుకు డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్ కి,ఎమ్మెల్యే,గిత్త.జయసూర్య హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా డా. బూసి సువర్ణవేణికి పౌర సన్మానం

**సమాజ సేవకు గుర్తింపుగా మానవ హక్కుల ఫౌండేషన్ గౌరవం**

**గోకవరం, మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా సమాజంలో ప్రతి వ్యక్తి తన వృత్తి బాధ్యతలతో పాటు సమాజ సేవను కూడా తమ కర్తవ్యంగా భావించాలని తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బూసి సువర్ణవేణి అన్నారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపాలెంలో శుక్రవారం మానవ హక్కుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొని ప్రసంగించారు. మహిళల సాధికారత, సమాజంలో వారి పాత్ర, సేవా భావం వంటి అంశాలపై ఆమె తన అభిప్రాయాలను వెల్లడించారు. ఎన్టీఆర్ జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షురాలు జి. అర్చన అధ్యక్షతన జరిగిన ఈ



కార్యక్రమానికి సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బొడ్డపాటి దాస్, కాకినాడ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ కె. రాజమాణిక్యం, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు బత్తిన రామకృష్ణ తదితర ప్రముఖులు హాజరయ్యారు. ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూనే సమాజ సేవలో చురుకుగా పాల్గొంటూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ బూసి సువర్ణవేణి సేవలను గుర్తించి, మహిళా దినోత్సవం సందర్భంగా ఆమెకు పౌర సన్మానం నిర్వహించారు. ప్రస్తుతం ఆమె తూర్పుగోదావరి జిల్లా కడియం జడ్పీ హైస్కూల్లో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్గా సేవలందిస్తున్నారు. సువర్ణవేణి సమాజానికి చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, భవిష్యత్తులో కూడా ఆమె సేవలకు తగిన గుర్తింపు వచ్చేలా మానవ హక్కుల ఫౌండేషన్ తరపున పూర్తి సహకారం అందిస్తామని జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బొడ్డపాటి దాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు సాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి అనేకమంది మహిళా ప్రముఖులు పాల్గొని మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# దేశ వనరులు , సంపదను కార్పొరేట్ల పరం చేయడమే అభివృద్ధా?




**మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** దేశ వనరులు, సంపదను కార్పొరేట్ లకు అప్పనంగా అప్పాజెప్పడమే అభివృద్ధా? అని సిపిఐ (ఎమ్ ఎల్)రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి తోట జీవన అన్నారు,, శనివారం విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో జీవన మాట్లాడుతూ ఇది ముమ్మాటికీ దేశ వనరులను, సంపదను కోర్పొరేట్ల పరం చేసి,. దేశం అభివృద్ధి జరిగిపోతుందని ప్రచారం , దేశ ప్రజలను మరింత మోసం చేయడమేనని జీవన్న అన్నారు,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ సంపదను, వనరులను కార్పొరేట్ల పరం చేస్తే అభివృద్ధి ఎలా సాధ్యపడుతుందని సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్, పార్టీ జిల్లా కార్యదర్శి తోట జీవన్న ప్రశ్నించారు. పార్వతీపురం జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంజిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు గుజ్జ జనార్ధన్,,బిడ్డక రమణ మూర్తి ఇరువురి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ, ఉత్తరాంధ్ర సంపదను కొల్లగొట్టి కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు కేంద్రం, కూటమి ప్రభుత్వం పని చేయడం విచారకరమన్నారు. అంతే స్థాయిలో మేధావులు, అభివృద్ధి కాముకులు, విద్యార్థులు, మధ్యతరగతి ప్రజల నుంచి ప్రతిఘటన వ్యక్తం కావడం గమనార్హం అని పేర్కొన్నారు. ఉత్తరాంధ్రలో జరుగుతున్న పరిణామాలను అర్థం చేసుకొని ప్రజలను చైతన్యం చేసేందుకు ఎక్కడికక్కడ సభలు, సమావేశాలు, సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రభుత్వాల వైఖరిని నిలువరించే చర్యలు జరగాలన్నారు. అభివృద్ధి అంటే స్థానిక ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా మంచి ఉపాధి, విద్య, వైద్య అవకాశాలు కల్పించాలన్నారు. తమ ప్రాంత అభివృద్ధికి ఏం కావాలో కోరుకునే స్వేచ్ఛ ప్రజలకు ఇవ్వడమే అభివృద్ధి అన్నారు. ఈ దిశలో ప్రభుత్వ విధానాలు ఉన్నాయా లేదా అన్నదే అభివృద్ధికి కొలమానం అన్నారు. ఉత్తరాంధ్రలో నేడు ప్రభుత్వాలు చేస్తున్న నిర్ణయాలు అభివృద్ధికి భిన్నంగా ఉన్నాయన్నారు. పరిశ్రమలు వివిధ ప్రాజెక్టుల పేరుతో పెద్ద ఎత్తున భూసేకరణలు చేపట్టడం, గిరిజన ప్రాంతాల్లో తోపాటు విశాఖ నగర నడిబొడ్డున అత్యంత విలువైన 13.74 ఎకరాల ప్రభుత్వ భూమిని లులు మాల్కు కేటాయించడం చూస్తేనే ప్రభుత్వ అభివృద్ధి నమూనా ఎలాంటిదో అవగతం అవుతుందన్నారు. 1/70, పీసా వంటి గిరిజన చట్టాలను ధిక్కరిస్తూ అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాల్లో హైడ్రో పవర్ టూరిజం ప్రాజెక్టులకు భూములు లాక్కోవాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. మరోవైపు బాక్సైట్ తవ్వకాలకు చాప కింద నీరులా పావులు కదుపుతున్నారని విమర్శించారు. నక్కపల్లిలో బల్క్డ్రగ్, మిట్టల్ స్టీల్, విజయనగరం జిల్లాలో ఐటి పార్కు, శ్రీకాకుళం జిల్లాలో కార్గో ఎయిర్పోర్ట్, విశాఖలో గూగుల్ డేటా సెంటర్, టిసిఎస్ వంటి సంస్థలకు 99 పైసలకే భూమిని ధారాదత్తం చేయడం ఏ అభివృద్ధి కిందకు వస్తుందని ప్రశ్నించారు. ఇప్పటికే వచ్చిన రసాయన, ఫార్మా పరిశ్రమల వల్ల వాతావరణ కాలుష్యం విపరీతంగా పెరిగిందన్నారు. ఉత్తరాంధ్రకు ప్రకృతి వరాలుగా ఉన్న సముద్ర తీరం, అటవీ ప్రాంతం పరాధీనం అవుతున్నాయన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఉత్తరాంధ్రలో పేదరికం పెరిగిందని తెలిపారు. ఉపాధి కల్పించకపోగా ఉన్న ఉపాధి గల్లంతై వలసలు పోయే దుర్భర పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. ఉత్తరాంధ్ర ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ రూ.50వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం కేటాయించి నీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్, మెట్రో రైల్, గిరిజన యూనివర్సిటీ నిర్మాణాలను తక్షణమే పూర్తి చేయాలన్నారు. పాడేరు, మాకవరపాలెం ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం సత్వరం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై విశాల ఐక్యవేదిక ఏర్పాటు చేయడం ద్వారా మేధావులు, కవులు, కళాకారులు విద్యార్థులు, ప్రజలు, సోషల్ మీడియా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎమ్ ఎల్)రెడ్ స్టార్ జిల్లా కార్యవర్గ సభ్యులు బిడ్డక రమణ మూర్తి, గరుగుబిల్లి సూరయ్య, పత్తిక మోహన్ రావు, అరినాన సీతమ్మ, ప్రభాకర్,బొత్స మోహన్ రావు, పాడి చిరంజీవి తదితరులు ప్రసంగించారు.

# ఆపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా నంద్యాల పట్టణ కేంద్రంలో కార్డన్ అండ్ సర్చ్ నిర్వహణ..!!

**నేర నియంత్రణకు ఈ కార్డన్ డసెర్చ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెల్పిన ఏ.ఎస్.పి ఎం.జావళి,ఐపీఎస్..!!**

**డ్రోన్ కెమెరాలతో మారుమూల ప్రాంతాలను తనిఖీ చేసినట్లు వెల్లడి...!!**

**నందికొట్కూరు మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా,ఐ.పీ.ఎస్ ఆదేశాల మేరకు ఈగల్ చీఫ్ ఆకే.రవి కృష్ణ,ఐ.పీ.ఎస్,ఐ.జి.పి పర్యవేక్షణలో,నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐ.పీ.ఎస్ ఉత్తర్వుల మేరకు నంద్యాల సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ (ఏఎస్పి) ఎం,జావళి ఐ.పీ.ఎస్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం ఆపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా,నంద్యాల సబ్ డివిజన్ లో రైల్వే స్టేషన్,గూడ్స్ షెడ్,బొగ్గులైన్ మొదలగు ప్రాంతాలలో సుమారు 40 మంది పోలీసు సిబ్బందితో నేడు కార్డన్ డసెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించబడింది.ఈ సంధర్భంగా అసిస్టెంట్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ (ఏ.ఎస్. పి) ఎం,జావళి ఐ.పీ.ఎస్ మాట్లాడుతూ నేరగాళ్ల కదలికలను కనిపెట్టేందుకు మరియు మారుమూల ప్రాంతాలను తనిఖీ చేసేందుకు ఈ ఆపరేషన్లో అధునాతన డ్రోన్ కెమెరాలను ఉపయోగించారు.ఖాళీ భవనాలు,నిర్మానుష్య ప్రదేశాలను డ్రోన్ల ద్వారా క్షుణ్ణంగా వీడియో రికార్డింగ్ చేస్తూ తనిఖీలు చేపట్టారు.ముఖ్యంగా మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలు,అద్దె ఇళ్లు,ఖాళీ భవనాలు,రైల్వే స్టేషన్ లో వాహనాలను మరియు అనుమానం ఉన్న ప్రయాణికులను మరియు ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో పోలీసులు సోదాలు నిర్వహించారు.రౌడీ షీటర్లు మరియు సస్పెక్ట్ షీట్లు ఉన్న వ్యక్తులను స్పాట్ లో పిలిపించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించి వారికీ సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య,సామాజిక మరియు చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు.గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని,కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు.ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.అదేవిధంగా ఈ



కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు,సిబ్బంది మరియు ప్రజలతో కలిసి ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు.సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.మాదకద్రవ్యాల వ్యాప్తిని పూర్తిగా అరికట్టే దిశగా ఆపరేషన్ వజ్రప్రహార్" కింద ఇలాంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.పితో పాటు ఇన్స్పెక్టర్లు వేణుగోపాల్,అస్రార్ భాష,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఏపీ రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే..!!

**నందికొట్కూరు మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు నియోజకవర్గం శాసనసభ్యులు గిత్త.జయసూర్య విజయవాడలో ఆంధ్రప్రదేశ్ భారీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గం లోని,పగిడ్యాల మండలం నెహ్రూనగర్ గ్రామం పాత మూరవకొండ గ్రామం మధ్య రాకపోకలకు కొత్త బ్రిడ్జి కనెక్టివిటీ ద్వారా మరియు నందికొట్కూరు మండలం మల్యాల గ్రామ రైతులకు పంట పొలాలకు వెళ్లేందుకు హెచ్.ఎన్.ఎస్.ఎస్ లింక్ ఛానల్ పై కొత్త బ్రిడ్జి నిర్మాణ పనులు గురించి చర్చించి వినతి పత్రం సమర్పించి రైతులకు పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందికరంగా ఉందని త్వర త్వరగా పనులను పూర్తి చేయించాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు నిమ్మల.రామానాయుడుకి నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య విన్నపించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రివర్యులు సానుకూలంగా స్పందించడం జరిగింది అని అన్నారు.

## కిడ్నీ బాధితుడికి అండగా నిలిచిన మాజీమంత్రి

**20 రోజుల క్రితం తన దృష్టికి వచ్చిన సమస్యను సీఎంవో కార్యాలయ వర్గాల దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం సాయం అందేలా చేసిన ప్రత్తిపాటి**

**ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.9 లక్షల ఎల్.వో.సీని కిడ్నీ వ్యాధిగ్రస్తుడు సాయి తల్లికి అందచేసిన ఎమ్మెల్యే**

**వైద్యచికిత్స అందిస్తున్న ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి, బాధితుడు కోలుకునేవరకు మెరుగైన వైద్యం అందించాలని సూచన**

**చిలకలూరిపేట మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని 6 వార్డు (ఎన్టీఆర్ కాలనీ)కి చెందిన కిడ్నీ బాధితుడు గుంటూరు సాయి అనారోగ్య సమస్యను అతని తల్లి, ఇతర కుటుంబసభ్యులు తన దృష్టికి తీసుకొచ్చిన వెంటనే ప్రభుత్వాన్ని సంప్రదించి, సీఎంవో కార్యాలయ సిబ్బందితో మాట్లాడటం జరిగిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.



బాధితుడి ఆరోగ్య సంరక్షణకోసం, నాణ్యమైన వైద్యసేవల నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.9 లక్షల ఎల్. వో.సీని ప్రత్తిపాటి శనివారం సాయి తల్లి శ్రీమతి గుంటూరు రమాదేవికి అందించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ, చిన్న వయసులోనే సాయి రెండు కిడ్నీలు దెబ్బతిని, మంచానికే పరిమితం కావడం బాధాకరమన్నారు. బాధితుడికి తండ్రి లేరని, తల్లి రెక్కల కష్టమే ఆ కుటుంబానికి ఆధారమని, ఈ పరిస్థితుల్లో వారికి అండగా నిలుస్తామని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. అలానే పురుషోత్తమపట్నం కు చెందిన కాటేరు లక్ష్మీ కు 2లక్షల రూపాయల ఎల్.వో.సి. నీ అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బత్తినేని శ్రీనివాసరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : సివిల్ జడ్జి ఐ. స్వాతి




**చిలకలూరిపేట మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండి రాణించాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఐ. స్వాతి పిలుపునిచ్చారు. మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని నరసరావుపేట సెంటర్లో ఉన్న అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో మహిళలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.సదస్సులో జడ్జి స్వాతి మాట్లాడుతూ, గతంలో మహిళల పట్ల సమాజంలో వివక్ష ఉండేదని గుర్తు చేశారు. ఒకప్పుడు ఆడపిల్ల పుట్టిందని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడే దుస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయని ఆమె పేర్కొన్నారు. నేటి సమాజంలో ఆడపిల్లలు తమ ప్రతిభతో అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో పురుషుల కంటే మహిళలే అన్ని రంగాల్లో అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తారని జడ్జి స్వాతి ధీమా వ్యక్తం చేశారు. సమాజ అభివృద్ధికి దోహదపడే గొప్ప కార్యక్రమాల్లో మహిళలు క్రియాశీలక పాత్ర పోషిస్తారని ఆమె సూచించారు. మహిళలు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కోరారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిన

**ప్రత్యేక అధికారి నీ జీ మంగమణి**





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల చిన్న గొలుగొండపేట గ్రామంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించిన నాతవరం మండలం ప్రత్యేక అధికారిని జి మంగవేణి ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పంచాయతీ కార్మికులు పాల్గొని పారిశుధ్య పనులు చేపట్టారు ఈ కార్యక్రమానికి తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కారక సత్యనారాయణ నాతవరం మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నందిపిల్ల వెంకటరమణ పాల్గొని పారిశుధ్య పనులు చేసి గ్రామంలో ఎక్కడబడితే అక్కడ చెత్త వెయ్యరాదని చెత్తను సేకరించు బండ్లు ప్రతిరోజు ఇండ్ల వద్దకు వస్తాయని వాటికి చెత్తను సేకరించి ఇస్తే చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి తరలిస్తారని గ్రామాన్ని పరిశ్రమంగా ఉంచితే ఆరోగ్యవంతంగా ఉంటామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ఎస్ శ్రీనివాస్ నాతవరం మండల డిప్యూటీ ఎంపీడీవో మూర్తి బాబు మండల ఐటీడీపీ కన్వీనర్ శెట్టి గోపి గ్రామ ప్రజలు అంగన్వాడి ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కావూరు గ్రామంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి





**చిలకలూరిపేట మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** రూరల్ మండలంలోని కావూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ రుద్రాణి సమేత శ్రీ రుద్ర కోటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఇటీవల నూతన శివాలయ పరివార దేవతా ప్రతిష్టా మహోత్సవం జరిగిన సందర్భంగా ప్రతిష్ఠామూర్తులు విఘ్నేశ్వరుడు, రుద్రకోటేశ్వరుడు, రుద్రాణి అమ్మవారు, వీరభద్రుడు, శ్రీ చక్రం, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, నందీశ్వరుడు, ఆదిత్యాది నవగ్రహములు, జీవద్వజము, కీర్తి ధ్వజము, బలిపీఠము, అయ్యప్ప స్వామి, కుమారస్వామి, శ్రీ మేధా దక్షిణామూర్తి, కోష్ఠ దేవతలు మరియు శిఖర ప్రతిష్టా మహోత్సవం ఘనంగా జరిగిన నేపథ్యంలో ఆలయ కమిటీ వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు నేడు పాల్గొని స్వామివారిని సేవించి మహదాశీర్వచనము పొంది స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించిన మాజీ మంత్రి శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు. మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా,మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి మదన్ మోహన్,నాయుడు రమేష్, నాయుడు శ్రీనివాసరావు,గ్రామ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రత్తిపాడు అఖిల్ విద్యా సంస్థలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ఎస్సై లక్ష్మికాంతం,ఏవో జోకా అమృత,డాక్టర్ విజయ,అడ్వకేట్ అవసరాల దేవిలకి ఘన సన్మానం**

**ప్రత్తిపాడు మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు అఖిల్ విద్యా సంస్థలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు చైర్మన్ ఇనకోటి గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మికాంతం,వ్యవసాయ శాఖాధికారిణి జోకా అమృత దేవర్ష్ హాస్పిటల్ అధినేత డాక్టర్ విజయ,సీనియర్ న్యాయవాది అవసరాల దేవిలకి విద్యా సంస్థల కరస్పాండెంట్ ఇనకోటి సునీత ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే మహిళల సామాజిక,ఆర్థిక,సాంస్కృతిక రాజకీయ విషయాలను గుర్తించి గౌరవించే రోజు అని,ఈ సందర్భంగా తమని




సన్మానించిన అఖిల్ స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.మహిళా దినోత్సవ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థినీ విద్యార్థులకు వారు వివరించారు.ఈ సందర్భంగా మహిళల ప్రాముఖ్యతను వివరించే విధంగా బాల బాలికలు ప్రదర్శించిన బాల పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొప్పుల సత్యనారాయణ, ఉపాధ్యాయులు నాగశ్రీ,నాగదివ్యశ్రీ,విద్యార్థినీ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## యశోద గార్డెన్ స్కూల్లో విద్యార్థులకు అగ్నిమాపక ప్రమాదాలపై అవగాహన



**పత్తికొండ మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ ప ట్టణంలోని యశోదా గార్డెన్ స్కూల్ లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యం లో శనివారం అగ్ని ప్రమాదాలపై అవగా హన కార్యక్రమం మరియు ఫైర్ సేఫ్టీ మాక్ డ్రిల్ నిర్వహించారు ఈ కార్యక్ర మంలో విద్యా ర్థులు మరియు సిబ్బంది కి అగ్ని ప్రమాదాల సమయంలో తీసు కోవాల్సిన ప్రాథమిక జాగ్రత్తలు,అత్య వసర పరిస్థితుల్లో స్పందించే విధానం మరియు భవనం నుండి సురక్షితంగా బయటకు వచ్చే విధానాలను వివరిం చారు.అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమా దం సంభవించినప్పుడు ఎలా స్పందిం చాలి,ఎలా సురక్షితంగా బయటకు రా వాలి అనే విషయాలను ప్రదర్శన ద్వా రా తెలియజేశారు.అగ్నిమాపక పరికరా న్ని ఉపయోగించే విధానం గురించి ప్ర త్యేకంగా వివరించి ప్రాక్టికల్ డెమో నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో సుమారు 450 మంది విద్యార్థులు మరియు సి బ్బంది పాల్గొని మాక్ డ్రిల్‌లో చురుకుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా వి ద్యార్థులు మరియు సిబ్బందిలో అగ్ని భద్రత మరియు అత్యవసర స్పందనపై అవగాహన పెరిగింది.కార్యక్రమం నిర్వ హణ అగ్నిమాపక శాఖ పత్తికొండ ఫైర్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నా రు

## కృష్ణదేవిపేటలో మహిళా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

విద్యార్థినులతో కలిసి పోలీసులు ర్యాలీ, మానవహారం నిర్వహణ




**గొలుగొండ మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గొలుగొండ మండలం కృష్ణదేవిపేటలో మహిళా సాధికారత, భద్రతపై భారీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కృష్ణదేవిపేట ఎస్ఐ వి. రిషికేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక కళాశాల విద్యార్థినులతో కలిసి పట్టణ ప్రధాన వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మహిళల హక్కులు, రక్షణ మరియు సాధికారతకు మద్దతుగా విద్యార్థినులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ప్రధాన కూడలి వద్ద విద్యార్థినులు, పోలీసులు కలిసి మానవహారం ఏర్పాటు చేసి మహిళా శక్తిని చాటిచెప్పారు. ఈ సందర్భంగా ఎస్ఐ రిషికేశ్వరరావు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, ప్రతి ఒక్కరూ మహిళలకు తగిన గౌరవం ఇవ్వాలని సూచించారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం, పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ, చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారానే మహిళా సాధికారత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, పోలీస్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## గొలుగొండ మండలంలో ఈనెల 9నుండి 26 వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు- ఎంపీడీవో శ్రీనివాసరావు



**గొలుగొండ మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండల వ్యాప్తంగా ఈ నెల 9వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ నమోదు మరియు అప్‌డేట్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. కొత్తగా ఆధార్ కార్డులు పొందాలనుకునే వారు, అలాగే ఆధార్ వివరాల్లో మార్పులు లేదా బయోమెట్రిక్ అప్‌డేట్లు చేయించుకోవాలనుకునే ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 9, 10 తేదీల్లో ఏఎల్‌పురంలో, 11న కృష్ణదేవిపేటలో, 12న లింగంపేటలో, 13న కొత్తమల్లంపేటలో క్యాంపులు నిర్వహించనున్నారు. అనంతరం 23న గుండుపాల మరియు ఏఎల్‌పురంలో, 24న ఏఎల్‌పురం మరియు కొత్త ఎల్లవరంలో, 25న కొమిర మరియు చోద్యం గ్రామాల్లో క్యాంపులు కొనసాగుతాయి. చివరగా 26న పప్పుశెట్టిపాలెం మరియు గొలుగొండ గ్రామాల్లో ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీవో వివరించారు. ఆధార్ కార్డుల్లో తప్పుల సవరణలు లేదా అప్‌డేట్ల కోసం అవసరమైన ధ్రువపత్రాలతో ప్రజలు తమ గ్రామాలకు సంబంధించిన తేదీల్లో క్యాంపులకు హాజరుకావాలని సూచించారు.

## చింతలపూడిలో : వైయస్ జగన్ పై, వైయస్ షర్మిల వ్యాఖ్యలు



**మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** మార్చ్ 2026ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గ చింతలపూడిలో ఏపీ సి సి చీఫ్ వైయస్ షర్మిల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై తీవ్ర విమర్శలు చేశారు. శనివారం చింతలపూడి మండలం ఎర్రంపల్లి లో వైయస్ షర్మిల రెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన పథకాలను జగన్ ఒక్కసారి కూడా పేదల కోసం ఉపయోగించలేదని ఆరోపించారు జగన్ ని జగన్కు బిజెపిని ఎదుర్కొనే సత్తా లేదని అధికారంతో అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయలేదని శర్మల విమర్శించారు. ఈ మీటింగ్ లో ఏలూరు జిల్లాలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు గారు మరియు అన్ని నియోజకవర్గాల ఇన్చార్జులు వివిధ నియోజకవర్గాల అధ్యక్షులు జిల్లా వివిధ సంఘాల ప్రతినిధులు సెక్రెటరీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో జనార్ధన స్వామివారు

- ఆలయానికి పోటెత్తిన భక్తజనం



**ఆలమూరు,మార్చి 7(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రం ఆలమూరులో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత నవ జనార్ధన స్వామి ఆలయంలో స్వామి అమ్మవార్లు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. శనివారం పర్వదిన సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను పర్యవేక్షించారు. శనివారం తెల్లవారుజామున జనార్ధన స్వామికి తొలి హారతి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చక స్వాములు అంగర భగవాన్ ఆచార్యులు, ఖండవల్లి ప్రభాకరాచార్యులు స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో స్వామి అమ్మవార్లను ప్రత్యేక అలంకరణ చేశారు. ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన ఆలమూరు నవ జనార్ధన స్వామివారిని దర్శించుకుని భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఎస్.ఐ మణికంఠ ఆధ్వర్యంలో దొంగలు అరెస్ట్..!! వెండి,బంగారు ఆభరణాలు స్వాధీనం..!!



**నందికొట్కూరు మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా పరిధిలో జరిగిన పలు ఇళ్ల దొంగతనాల కేసులను బ్రాహ్మణకొట్కూరు పోలీసులు చేదించారు.నంద్యాల ఎస్పీ ఆదేశాల మేరకు ఆత్మకూరు డీఎస్పీ రామాంజనేయులు,నందికొట్కూరు సర్కిల్ సీ.ఐ పర్యవేక్షణలో బ్రాహ్మణకొట్కూరు పోలీస్ స్టేషన్ ఎస్.ఐ మణికంఠ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు.ఫిబ్రవరి నెలలో బ్రాహ్మణకొట్కూరు,అల్లూరు గ్రామాలతో పాటు పాణ్యం ప్రాంతాల్లో జరిగిన ఇళ్ల దొంగతనాలకు సంబంధించి మొత్తం ఐదుగురు ముద్దాయిలను పోలీసులు అరెస్టు చేశారు.వారి వద్ద నుండి సుమారు 22 తులాల వెండి ఆభరణాలు,అర తులం బంగారు ఆభరణాలు మరియు నేరానికి ఉపయోగించిన రెండు మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అనంతరం నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు పంపించారు.విచారణలో నిందితులు బ్రాహ్మణకొట్కూరు,అల్లూరు మాత్రమే కాకుండా పాణ్యం మరియు కర్నూలు ప్రాంతాల్లో కూడా ఇళ్ల దొంగతనాలకు పాల్పడ్డట్లు వెల్లడైంది.రాబోయే వేసవి కాలంలో దొంగతనాలు జరిగే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు ఇళ్లలోని విలువైన వస్తువులు,ఆభరణాలను సురక్షితంగా లాకర్లలో ఉంచాలని బ్రాహ్మణకొట్కూరు ఎస్.ఐ మణికంఠ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిమ్మల గుంది పారికలలో ఆపరేషన్ "వజ్రప్రహార్ "

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ప్రభుత్వ ధ్యేయం

కాటన్ సెర్చ్ ఆపరేషన్ లో విస్తృత సోదాలు

సరైనపత్రాలు లేని వాహనాలు సీజ్

కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఎస్సై కిషోర్ వర్మ





**కొయ్యూరు అల్లూరి జిల్లా మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** డ్రగ్స్ రహిత సమాజాన్ని రూపొందించడమే ప్రభుత్వ ధ్యేయమని కొయ్యూరుసర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాస్ అన్నారు. ఆపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా రాష్ట్ర జిల్లా స్థాయి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం కొయ్యూరు మండలం నిమ్మలగుంది పారికెలు గ్రామాల్లో మెగా కార్టన్ చర్చ్ ఆపరేషన్ విస్తృతంగా చేపట్టారు ఈ సందర్భంగా కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాస్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వినియోగం అక్రమ రవాణా సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సెర్చ్ ఆపరేషన్ లో 2 30మంది ప్రజలను, వాహనాలను తనిఖీలు నిర్వహించడం జరిగిందని వాటిలో 10 వాహనాలు సరైన పత్రాలు లేనివి గుర్తించి వాటినిసీజ్ చెయ్యడంజరిగిందని తెలిపారు. అదేవిధంగా మాదకద్రవ్యాలు వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సామాజిక చట్టపరమైన దుష్పరిణామాలు గురించి అవగాహన కల్పించారు. గంజాయి ఇతర మాదక ద్రవ్యాలు వినియోగంతో యువత భవిష్యత్తు నాశనం చేస్తుందని వాటి ప్రభావం కుటుంబ వ్యవస్థ పై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలియజేశారు. అలాగే అనుమానత వ్యక్తులను ప్రశ్నించి విడిచిపెట్టడం జరిగిందని అన్నారు. ప్రజలు తమ పరిసర ప్రాంతంలో గంజాయి మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 19 72 కు సమాచారం అందించాలని అలాంటి వ్యక్తులు వివరాలను గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు ఆపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా ప్రజలతో చేయించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. సమాజాన్ని రహిత గా మార్చడంలో ప్రజలు సహకారం ఎంతో ముఖ్యమని తెలిపారు ఆంధ్రప్రదేశ్లో మాటక ద్రవ్యాలు వ్యాప్తిని పూర్తిగా అరికట్టే దిశగా ఆపరేషన్ వజ్రప్రహారం లో ప్రత్యేక కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ స్టేషన్ సిబ్బంది 25 మంది వరకు పాల్గొన్నారు

# క్వాంటమ్ వ్యాలీతో భవిష్యత్తు టెక్నాలజీ దిశగా ఏపీ

క్వాంటమ్ కంప్యూటింగ్‌తో రక్షణ, ఆరోగ్యం, ఔషధ పరిశోధనల్లో విప్లవాత్మక మార్పులు

హైటెక్ సిటీ ఏర్పాటుతో ఐటీ విప్లవానికి సీఎం చంద్రబాబు పునాది

యర్రగొండపాలెం టీడీపీ ఇంఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్తు సాంకేతిక నగరంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీర్చిదిద్దుతున్నారని యర్రగొండపాలెం టీడీపీ ఇంఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. ఈ మేరకు పత్రికా ప్రకటనను శనివారం విడుదల చేశారు. క్వాంటమ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధస్సు వంటి ఆధునిక సాంకేతిక రంగాలు ప్రపంచ భవిష్యత్తును నిర్ణయించబోతున్న ఈ సమయంలో అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేయడం సీఎం చంద్రబాబుకు ఉన్న దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. రాష్ట్రాన్ని గ్లోబల్ టెక్నాలజీ మ్యాప్‌పై నిలబెట్టేలా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఉమ్మడి ఏపీలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ఏర్పాటుతో ఐటీ విప్లవానికి నాంది పలికారని గుర్తు చేశారు. ఇప్పుడు అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు ద్వారా భవిష్యత్తు టెక్నాలజీ దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని ఎరిక్షన్ బాబు తెలిపారు.

**విస్తృతంగా యువతకు అవకాశాలు**

క్వాంటమ్ వ్యాలీ ద్వారా రాష్ట్ర యువతకు అత్యాధునిక సాంకేతిక రంగంలో ప్రపంచ స్థాయి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో పెట్టుబడులు పెరిగి ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఏర్పడతాయని అభిప్రాయపడ్డారు. క్వాంటమ్ టెక్నాలజీపై పరిశోధనలు జరిగి కొత్త ఆవిష్కరణలు వెలువడే అవకాశం ఉంటుంది. విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలకు ఇది పెద్ద అవకాశంగా మారుతుంది. అత్యాధునిక సాంకేతిక అవకాశాలు రాష్ట్రంలోనే లభించడంతో విదేశాలకు వెళ్లకుండా ప్రతిభ రాష్ట్రంలోనే నిలుస్తుందన్నారు. విద్యార్థులకు క్వాంటమ్ టెక్నాలజీ, ఏఐ, డీప్ టెక్ వంటి కొత్త కోర్సులు అందుబాటులోకి వస్తాయన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్‌తో సైబర్ సెక్యూరిటీ, రక్షణ, ఆరోగ్యం, ఔషధ పరిశోధన వంటి కీలక రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయన్నారు.

## 15 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం - హర్షం వ్యక్తం చేసిన ప్రజలు

వైపాలెం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని 21,22 బూత్ పరిధిలో తహసీల్దార్ కార్యాలయం వెనుక బజారులో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు ? 15 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు కు పనులను ప్రారంభించారు. గతంలో ఎరిక్షన్ బాబు ఆ ప్రాంతంలో పర్యటించినప్పుడు అక్కడి ప్రాంత ప్రజలకు సిమెంట్ రోడ్డు వేయిస్తానని ఎరిక్షన్ బాబు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం ఈరోజు సిమెంట్ రోడ్డు ను వేయించి మాట నిలబెట్టుకున్నారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఎరిక్షన్ బాబు కి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ షేక్ మస్తాన్ వలి (మ్యాక్స్) , బూత్ ఇంచార్జ్ దొంతా వెంకట్రావు గౌడ్ , అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలపై సమీక్షా సమావేశం



**నాతవరం మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 31 నాటికి పీఎంఏవై కింద మంజూరైన గృహాలను పూర్తి చేసేలా దృష్టి సారించాలని జిల్లా హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.శ్రీనివాసరావు ఆదేశించారు. నాతవరం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం హౌసింగ్ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గృహ నిర్మాణాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కారణాలపై ఆరా తీశారు. ఇంకా పెండింగ్లో ఉన్న వాటిని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు నిర్మాణాల పురోగతిని పర్యవేక్షించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ జోగారావు పాల్గన్నారు.

## దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్లక్ష్యంపై అధికారులకు హెచ్చరిక



**పెద్ద దోర్నాల మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** దోర్నాల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన యర్రగొండపాలెం నియోజకవర్గం టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మరియు ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ విద్యార్థులకు త్రాగునీరు అందించే ఆరో ప్లాంట్ పూర్తిగా అశుభ్రంగా, నిర్వహణ లేకుండా ఉండటాన్ని గమనించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత స్కూల్ యాజమాన్యం మరియు అధికారులను వెంటనే పిలిపించి, ఇలాంటి పరిస్థితులు మళ్లీ కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని గట్టి హెచ్చరిక చేశారు.పాఠశాలలో త్రాగునీటి శుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, వెంటనే ఆర్వో ప్లాంట్‌ను శుభ్రపరిచి సక్రమంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.స్కూల్ ఆవరణంలో వాహనాల పార్కింగ్ ను తొలగించాలని విద్యార్థులు కోరగా తక్షణమే తగిన చర్యలను తీసుకోవాలని ఎస్సైకి ఎరిక్షన్ బాబు సూచనలు చేశారు.విద్యార్థుల సంక్షేమమే తమకు ముఖ్యమని, విద్యార్థుల సౌకర్యాల విషయంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి నిర్లక్ష్యాన్ని అసలు సహించబోమని గూడూరి ఎరిక్షన్ బాబు స్పష్టం చేశారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సైకిల్ ర్యాలీ ప్రారంభించిన ఎంపీపీ తోట రవి,



**కిర్లంపూడి, మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ తోట రవి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులతో కలిసి మండల కేంద్రమైన కిర్లంపూడిలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని ఎంపీపీ తోట రవి ప్రారంభించారు.మహిళల సాధికారత భద్రత మరియు మహిళలు సమాన హక్కులపై అవగాహనపెంపొందించేందుకు చేపట్టిన ఈ ర్యాలీ కిర్లంపూడి ఎంపీడీవో కార్యాలయం నుండి ప్రారంభమై ముఖ్య రహదారుల మీదుగా సాగింది.మహిళల గౌరవం,మానత్వం,భద్రతపై నినాదాలు చేస్తూ పాల్గొన్నవారు ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ అధ్యక్షులు తోట గాంధీ మాట్లాడుతూ మహిళలకు ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు."మహిళలు సమాజానికి వెన్నెముకలాంటి వారని,వారి హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.మహిళలపై జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా మనమందరం ఒక్కటిగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తూము కుమార్, ఏపీఎం శరకణం వేదకుమారి,ఎంఈఓలు టి జోసెఫ్, మక్కా చిన్నారావు,ఈవోపీఆర్డి సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా అన్ని రకాల చర్యలు. పిడిఓ కోటేశ్వరరావు




**మాచవరం మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** గ్రామాల్లో రానున్న వేసవికాలంలో త్రాగునీటి అధ్యక్షుడు లేకుండా గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాలతో ఎంపీడీవో విష్ణు చిరంజీవి ఆధ్వర్యంలో మాచవరం గ్రామంలో శనివారం మూడు బోరు పాయింట్లను వేశారు. ఈ సంవత్సరం వేసవికాలం ముందుగానే రావడంతో గ్రామాల్లో బోర్లలో వాటర్ తగ్గటం జరుగుతుందని నీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు ఎక్కడ ఉన్నా ఆయా గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ అధికారులకు తెలియజేయాలని ఎంపీడీవో విష్ణు చిరంజీవి కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాగిడి నరేష్ ఆర్డబ్ల్యూఎస్ అధికారు లు .టిడిపి ఎస్సీ నాయకులు శౌరి బాబు కొల్లి కృష్ణమూర్తి పూసులూరి రామయ్య నరసింహారావు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## అధ్వానంగా రోడ్డు, ప్రయాణికుల ఇబ్బందులు

నిత్యం ప్రమాదాలు, పట్టించుకోని అధికారులు....

రోడ్డు మరమ్మతులను వెంటనే చేపట్టాలి....

సిపిఎం డిమాండ్...



**మోత్కూర్ మార్చి 7.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని దత్తప్పగూడెం నుండి ముషిపట్ల మీదుగా మోత్కూర్ వరకు గల రోడ్డు కంకర తెలి, గుంతల మయమై, ప్రమాదకరంగా ఉన్న రోడ్డును వెంటనే మరమ్మతులు చేపట్టాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు డిమాండ్ చేశారు. శనివారం నాడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ముషిపట్ల, ఆరెగూడెం గ్రామాల మధ్యలో రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దత్తప్పగూడెం నుండి ముషిపట్ల, ఆరెగూడెం గ్రామాల నుండి నిత్యం ప్రజలు వివిధ అవసరాల కోసం మోకూరు మండల కేంద్రానికి వెళ్లాలంటే రోడ్డు అద్వానంగా ఉండి, పూర్తిగా కంకర తేలి, గుంతల మయమై ప్రమాదకరంగా మారడంతో, నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలు తమ ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సమస్య పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేకపోయిందని ఆరోపించారు. వెంటనే అధికారులు స్పందించి, రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలను సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు, ముషిపట్ల శాఖ కార్యదర్శి పాటి శ్రీనివాస్ రెడ్డి, నాయకుడు భూపనగిరి యాదయ్య, వెండి యాదగిరి, కొంపల్లి గంగయ్య, చింతకింది సోమరాజు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు....

## వాహనాన్ని తీసే ముందు, ఓసారి తనిఖీ చేయండి



**ఆలేరు మార్చి 7. (అఖండభూమి న్యూస్):** ప్రస్తుత వేసవి కాలంలో ఎండవేడి నుండి ఉపశమనం కోసం మూగజీవాలు నిలిపి ఉన్న వాహనాల కింద తలదాచుకుంటాయి. వాహనదారులు గమనించకుండా తమ వాహనాలను స్టార్ట్ చేసి, ముందుకు తీయడం వల్ల మూగజీవాలు వాహనాల చక్రాల కింద పడి తీవ్రంగా గాయపడడం, ప్రాణాలు కోల్పోవడం నిత్యం జరుగుతుంటాయి. వాహనదారులు తమ వాహనాలను తీసేముందు ఒకసారి కింద ఏమైనా ఉన్నాయా లేవా అని తనిఖీ చేసుకొని, వాహనాలను ముందుకు తీసుకువెళ్లాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు. తమ నివాసాలలో గల మిద్దెలు, ఆరుబయట పక్షుల కోసం, జంతువుల కోసం నీటిని ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు.....

# గ్రామీణ ప్రాంత శ్రామిక మహిళల ఉపాధిని దెబ్బ కొట్టే బిజెపి ప్రభుత్వ కుట్రలను సమర్ధవంతంగా తిప్పికొడదాం

పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు సీత....

**ఆలేరు మార్చి 7. (అఖండభూమి న్యూస్):** దేశంలోని గ్రామీణ పేదలను ఉపాధికి దూరం చేసే బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ కుట్రల్లో భాగంగా తీసుకువచ్చిన విబిజి రామ్ జి చట్టాన్ని, మోడీ ప్రభుత్వ కుట్టాలను సంఘటితంగా తిప్పికొట్టేందుకు మహిళలు ముందుకు రావాలని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) జిల్లా అధ్యక్షురాలు ఆర్ సీత పిలుపునిచ్చారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినాన్ని, ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే విపిజి రాంజీ పథకాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి తమ్మడి మాధవి అధ్యక్షత వహించగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలపై తన పాసిస్తూ విధానాలను తీవ్రతను చేస్తూ, కనీసం శ్రమ మీద ఆధారపడి జీవించాలని పరిస్థితికి ప్రజలను నెట్టివేస్తోందని ధ్వజమెత్తారు. ఆ కుట్రలో భాగంగానే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు పూనుకున్నదని ఆరోపించారు. ఆ కుట్రలలో భాగంగానే విబిజి రాంజీ పథకాన్ని అమలు చేస్తే, దేశంలోని, గాన రాష్ట్రంలోని లక్షలాది మంది గ్రామీణ పేదలు, శ్రామిక మహిళలు ఉపాధిని కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు, మహిళలు ముందుకు వచ్చి ఉద్యమాలను ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు. నేడు మహిళల రక్షణ కోసమని చెప్పబడుతున్న నిర్భయ, దిశా తదితర ఎన్ని చట్టాలు వచ్చిన మహిళలపై, పసి పిల్లలపై, వృద్ధులపై, ఉద్యోగులపై, చివరికి ప్రాణాపాయం నుండి కాపాడే మహిళా డాక్టర్లపై సామూహిక అత్యాచారాలు, హత్యలు జరుగుతుంటే పాలకులకు ఎంత మాత్రం స్పందన లేకపోవడం ఎంతవరకు సమంజస్మని ప్రశ్నించారు. కులం పేరుతో దళితులను హత్యలు చేస్తూ, బడి, గుడిలో దళితులకు స్థానం లేదని పసిపిల్లలను నేలకేసి కొట్టి చంపడం అనాగరిక కాలంలో కూడా జరిగి ఉండదని అన్నారు. అగ్రవర్ణాలు పరువు హత్యలకు పాల్పడుతుంటే నివారణ చర్యలు తీసుకోవడంలో పాలక ప్రభుత్వాలు వైఫల్యం చెందారని ఆరోపించారు. మత మూఢత్వం మనిషిలో ప్రవేశిస్తే మానవత్వం అనేది ఉండదని అన్నారు. మనిషి అన్ని మర్చిపోయి అనాగరికుడిగా మారుతాడని చెప్పారు. మానవత్వమే లేకుంటే మనిషి మనుగడ కష్టమని, ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా మహిళలు పోరాటాలలోకి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ సుగుణ, నాయకురాల్లు కొంగరి ప్రమీల, గడ్డం పద్మ,




కొంగరి యాదమ్మ, దార సుగుణ, ఇక్కిరి మాధవి, కొమ్మిడి లత, బోయిని లక్ష్మి, డొంకెన లక్ష్మి నరసమ్మ, కటకం లక్ష్మి, భోగ జ్యోతి, బత్తిని శ్యామల, గడ్డం మంజుల, గుజ్జ పద్మ, కుర్రి లలిత, మచ్చ కవిత, బేతి బాలమణి, వంగ బాలమణి, మంగళంపల్లి అనిత, తదితరులు పాల్గొన్నారు....

# మహిళలకు సమాన అవకాశాలే నిజమైన అభివృద్ధికి పునాది

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళలకు ఎస్పీ స్నేహ మెహ్రా శుభాకాంక్షలు

**వికారాబాద్. మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలోని మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ స్నేహ మెహ్రా, ఐపీఎస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు గౌరవం, సమాన అవకాశాలు లభించే సమాజంలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, నేటి తరం మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, క్రీడలు, రాజకీయ రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ సమాజ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. దేశ అభివృద్ధిలో మహిళలు భాగస్వాములుగా నిలుస్తున్నారని, మరింత మంది మహిళలు ఆత్మవిశ్వాసం, పట్టుదల, సంకల్పంతో ముందుకు రావాలని ఆకాంక్షించారు.

**మహిళల భద్రతకు పోలీస్ శాఖ కట్టుబడి ఉంది**



మహిళల భద్రత, రక్షణ విషయంలో జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎస్పీ స్పష్టం చేశారు. మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అవసరమైనప్పుడు మహిళలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, వారి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు.

**షీ టీమ్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు**

మహిళల భద్రత కోసం ప్రభుత్వం, పోలీస్ శాఖలు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో షీ టీమ్స్ మరియు కళాజాత బృందాల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. మహిళలు తమ హక్కులు, చట్టాలు, భద్రతకు సంబంధించిన సేవలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి మహిళా తన హక్కులపై అవగాహన పెంపొందించుకుని ధైర్యంగా ముందుకు సాగుతూ తన లక్ష్యాలను సాధించాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

# నేడే అంతర్జాతీయ మహిళా పోరాట దినం

సకల పీడనలను ఎదిరిద్దాం---సమ సమాజాన్ని నిర్మిద్దాం !

117వ అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగా మహిళల హక్కుల పాట్ల పాలకుల కుట్రపూరిత విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం.------

సామజిక కార్యకర్త అంబాల సునీత

**బెల్లంపల్లి మార్చి 07(అఖండ భూమి న్యూస్):** ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటరు.--మహిళా హక్కులు, సమానత్వం సాధికారత కోసం ఈ రోజును ప్రత్యేకంగా జరుపుకుంటారు. మహిళలు సాధించిన విజయాలను గుర్తించడం,లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం,మహిళల హక్కుల గురించి అవగాహన కల్పించడం, మహిళా దినోత్సవం యొక్క ప్రాముఖ్యత.అయితే మార్చి 8న ఎందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటారనేది చాలా మందికి తెలియదు.మార్చి 8న మహిళా దినోత్సవం ఎందుకు జరుపుకుంటారో దానికి గల కారణాలు ఏమిటో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.1900 ప్రారంభ



సంవత్సరలలో కార్మిక ఉద్యమాలం, సోషలిస్ట్ క్రియాశీలత ముఖ్యమైన పాత్ర పోషించాయి. అమెరికాలో సోషలిస్టు పార్టీ ఫిబ్రవరి 28న 19,09 జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించింది 1910 లో కొపెన్ హగన్ లో జరిగిన అంతర్జాతీయ సోషలిస్ట్ మహిళల సమావేశంలో క్లారా జెట్ కింగ్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆలోచనను ప్రతిపాదించారు. 1917 సంవత్సరంలో ఫిబ్రవరి 23న రష్యాలో మహిళలు ఆహారం శాంతి,(బ్రెడ్ అండ్ పీస్,) కోసం సమ్మెకు వెళ్లారు. రష్యన్ విప్లవానికి దోహదపడిన ఈ సంఘటన అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా మారింది.ఈరోజు జూలీయన్ క్యాలెండర్ ప్రకారం ఫిబ్రవరి 23 కాగా, గ్రేగోరియన్ల్ క్యాలెండర్ ప్రకారం మార్చి 8 కావటంతో,మార్చి 8న మహిళ దినోత్సవం గా జరుపుకుంటున్నారు. ఐక్యరాజ్యసమితి గుర్తింపు--1975 లో ఐక్యరాజ్యసమితి మార్చి 8 నీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా అధికారికంగా గుర్తించింది.1977 లో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం సభ్య దేశాలను గూర్చి మార్చి 8 ని మహిళా హక్కులు,ప్రపంచ శాంతి కోసం ఐక్యరాజ్యసమితి దినోత్సవం గా ప్రకటించమని ఆహ్వానించింది. మహిళా హక్కుల కోసం పోరాటం ఈరోజు మహిళా హక్కులను గుర్తించి, పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో విశేషంగా రాణిస్తూ, సమాజ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారు. మహిళలు తమ లక్ష్యాలను సాధించడానికి, వారి హక్కుల కోసం పోరాటానికి సమాజంలో నాయకత్వ పాత్రలను చేపట్టడానికి ప్రేరణ, ప్రోత్సాహాన్ని అందించేందుకు మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటారు. లింగ సమానత్వం వివిధ రంగాలలోనూ మహిళలు సాధించిన విజయాలను గుర్తించడానికి, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి ఈరోజు జరుపుకుంటారు అందుకే ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా ది దినోత్సవ దినంగా జరుపుకుంటారు...

# కాంగ్రెస్ పాలనలోనే పేదవాడి ఇంటి కల సాకారం..!

చిన్న మల్లారెడ్డిలో గృహప్రవేశంను ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** రాజకీయాల్లో ఇచ్చిన మాట గాలికి కొట్టుకుపోయే కాలమిది. కానీ, తాను ఇచ్చిన హామీని ప్రాణం ఉన్నంతవరకు మర్చిపోనని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతి ఒక్క ఇల్లు లేని నిరుపేదకు ఇల్లు మంజూరు చేసి ఘనత ఆయనకే దక్కుతుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన ఇందిరమ్మ లబ్ధిదారుని ఇల్లును ప్రారంభించి సందర్భంగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారులకు ఇంటి తాళాలు అప్పగించారు. నాడు కన్నీళ్లు.. నేడు చిరునవ్వులు 18-03-2023నాడు పిసిసి అధ్యక్షుని హోదాలో పాదయాత్ర చేస్తున్న సమయంలో, భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయి నిరాశ్రయులైన బాధితులను రేవంత్ రెడ్డి పరామర్శించారు. ఆ రోజు వారి కన్నీళ్లు చూసి చలించిపోయిన ఆయన, "కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మీకు ఇల్లు కట్టించి ఇచ్చే బాధ్యత నాది" అని మాటిచ్చారు. నేడు ఆ మాట అక్షర సత్యమైంది అని అన్నారు.

**ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో షబ్బీర్ మాట్లాడుతూ..**

ఇది కేవలం ఒక ఇల్లు కాదు, ఇది రేవంత్ రెడ్డి నైతికతకు నిదర్శనం అన్నారు. రాజకీయ నాయకులు ఎన్నికలప్పుడు ఎన్నో చెబుతారు, కానీ అధికారంలోకి వచ్చాక పాత మాటలను




మర్చిపోవడం పరిపాటి. కానీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం అలా కాదు. ఎక్కడో ఒక మారుమూల గ్రామంలో పర్యటనలో ఇచ్చిన మాటను గుర్తుంచుకుని, నన్ను పిలిచి మరీ 'చిన్న మల్లారెడ్డిలో ఆ కుటుంబానికి ఇచ్చిన మాట ఏమైంది షబ్బీర్ భాయ్?' అని ఆరా తీశారు అని అన్నారు. ప్రభుత్వం నుండి ఇందిరమ్మ ఇంటి పథకం కింద 5 లక్షల రూపాయలు మంజూరు చేయడమే కాకుండా, ఆ ఇల్లు ఒక దేవాలయంలా సుందరంగా ఉండాలని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సూచించారు. అందుకే వ్యక్తిగతంగా రెండు ఇండ్లకు చేరో 5 లక్షల రూపాయలు చొప్పున 10 లక్షలువెచ్చించి, పూర్తిస్థాయి సౌకర్యాలతో ఈ ఇంటిని నిర్మించాం అన్నారు. ఈ రోజు ఈ కుటుంబం ముఖంలో కనిపిస్తున్న ఆనందం చూస్తుంటే.. మా ప్రభుత్వానికి వందల కోట్ల ప్రజా పాలన విజయం దక్కినట్టు అనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదవాడి పక్షమేనని చెప్పడానికి ఈ గృహమే ఒక సాక్ష్యం అన్నారు. కేవలం ఇల్లు కట్టించి ఇవ్వడమే కాకుండా, గృహప్రవేశం



సందర్భంగా ఆ రెండు కుటుంబాలకు షబ్బీర్ అలీ కొత్త వస్త్రాలు, పూర్తి వంట సామాగ్రి , నిత్యావసర సరుకులను స్వయంగా అందించారు. తండ్రిలా, అన్నలా నిలబడి ఇంటి నిర్మాణం దగ్గర నుండి గృహప్రవేశం వరకు అన్ని తానై చూసుకున్న షబ్బీర్ అలీ చొరవ తీసుకున్నారు అన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క గారు లబ్ధిదారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి గారు మీ కల నెరవేర్చినందుకు సంతోషంగా ఉందని, కొత్త ఇంట్లో మీ కుటుంబం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్న మల్లారెడ్డి వీధుల్లో నేడు పండుగ వాతావరణం నెలకొంది. చెప్పిన మాటను తు.చ తప్పకుండా పాటించే నాయకుడు మా ముఖ్యమంత్రి" అంటూ లబ్ధిదారులు ఆనంద బాష్పాలతో కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ విప్ప ఉమారాణి శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఏపీలో అంగన్‌వాడీల్లో కొత్త మెనూ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందించే పోషకాహారంలో మార్పులు చేసింది. ఇకపై వారంలో 2 రోజులు ఎగ్ ఫ్రైడ్ రైస్ అందించనున్నారు. అదే రోజుల్లో ఉడికించిన శనగలు కూడా ఇస్తారు. పులిహోర బదులు ఈ కొత్త మెనూను ప్రవేశపెట్టారు. బాలామృతంలో కూడా మార్పులు జూనియర్ బాలామృతం -- 7 నెలలు నుంచి 12 నెలల పిల్లలకు సీనియర్ బాలామృతం -- 13 నెలలు నుంచి 36 నెలల పిల్లలకు.

# సిలిండర్ ధరలు భారీగా పెంపు..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ మరియు కమర్షియల్ ఞా+ సిలిండర్ ధరలను భారీగా పెంచింది. 14.2 కిలోల డొమెస్టిక్ సిలిండర్‌పై ?60 పెంపు చేయగా, 19 కిలోల కమర్షియల్ సిలిండర్‌పై ?115 పెంచింది. ఈ కొత్త ధరలు ఈరోజు నుంచే అమలులోకి వచ్చాయి. దీంతో హైదరాబాద్‌లో 14.2 కిలోల సిలిండర్ ధర ?905 నుంచి ?965కు, 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధర ?1,961 నుంచి ?2,076కు చేరింది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతానుసారం రవాణా ఖర్చులపై ధరల్లో కొంత తేడా ఉండనుంది.

# 2వ రోజుకు చేరిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక






**బెల్లంపల్లి మార్చి 07(అఖండ భూమి న్యూస్):** ప్రజా ప్రభుత్వంలో 99 రోజుల 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' లో భాగంగా 10 రోజుల పాటు 34 వార్డ్ లలో నిర్వహిస్తున్న పారిశుధ్య నిర్వహణపై స్పెషల్ డ్రైవ్ ను బెల్లంపల్లి శనివారం మున్సిపాలిటీలోని 17, 19, 32వ వార్డులలో పర్యటించి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి పర్యవేక్షించిన మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి-రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి,వైస్ ఛైర్మెన్ రాగంశెట్టి సత్యనారాయణ, పలువురు కౌన్సిలర్ లు,పారిశుధ్యం పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు..ఈ సందర్భంగా హనుమాన్ బస్తీ-బాబు క్యాంపు, -రాంనగర్ మీదుగా వెళ్లే పెద్ద నాలా మొత్తం ప్లాస్టిక్ వ్యర్థాలతో కూడుకుపోయి ఉండడంతో ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ కు సమస్యను విన్నవించగా కలెక్టర్ స్పందించి సింగరేణి జిఎం తో ఫోన్లో మాట్లాడి సమస్యను తెలియజేశారు.వెంటనే చైన్ జేసీబీ ఉపయోగించి నాళాలోని పూడిక మొత్తం తొలగించాలని సూచించారు.బెల్లంపల్లి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా,స్వచ్ఛ బెల్లంపల్లిగా మార్చేందుకు అన్ని వార్డుల ప్రజలు సహకరించాలని అయన కోరారు.

# పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్



**యాదగిరిగుట్ట మార్చి 7. అఖండభూమి న్యూస్ ):** యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామానికి చెందిన యడపల్లి చిన్నస్వామి గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వం విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలోని చిన్నస్వామి నివాసానికి వెళ్లి, ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. చిన్నస్వామి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులను తిట్టిన బెదిరించిన 50,000 వేల జరిమానా..!

ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష: అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** దేశంలోని వర్కింగ్ జర్నలిస్టులు. పాత్రికేయులను బెదిరించిన. తిట్టిన లేదా కొట్టిన. 50, వేల జరిమానా మరియు ఐదేళ్ల కఠిన కారాగార శిక్షకు వారు అర్హులవుతారని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.. ఈ మేరకు గురువారం ఓ కేసు విచారణ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ తీర్పుతో పలువురు జర్నలిస్టులు. తమ వృత్తిపరంగా ఎలాంటి భయాందోళనకు గురికా కుండా నిర్భయంగా ప్రజలకు వాస్తవ సమాచారం అందించే అవకాశం ఉంటుందని పలు జర్నలిస్టు సంఘాల నేతలు. సీనియర్ జర్నలిస్టులు ఈతీర్పును ఆహ్వానించారు.. అలాగే రాజకీయ నాయకుల నుండి ఒక్కింత రక్షణగా సుప్రీంకోర్టు వారి ఈతీర్పు. ఉంటుందని సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన బిక్షమయ్య



**బొమ్మలరామారం మార్చి 7. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని నాగినేనిపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు మహిపాల్ రెడ్డి మేనకోడలు వివాహ వేడుకలు శనివారం నాడు జరిగాయి. ఈ కళ్యాణ వేడుకలకు ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ హాజరై నవ వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బట్కిరి జ్యోతి బీరప్ప, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

బీఈడ్ కళాశాల ఫ్రెషర్స్ డేలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్‌నగర్, మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే గొప్ప బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ నగరంలోని బీఈడ్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధి, దేశ ప్రగతిలో ఉపాధ్యాయుల పాత్ర అపారమని అన్నారు. విద్యార్థులు చదువుపై పూర్తి నిబద్ధతతో ముందుకు సాగి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని సూచించారు. భవిష్యత్ తరాలకు మార్గనిర్దేశం చేసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని, అందుకు తగిన విధంగా విద్యార్థులు తమ ప్రతిభను పెంపొందించుకోవాలని తెలిపారు.బీఈడ్ కళాశాల అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కళాశాలకు కొత్త భవనం నిర్మాణంతో పాటు ఆధునిక సదుపాయాలతో కూడిన లైబ్రరీ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు మెరుగైన విద్యను అభ్యసించేందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ఉమ్మడి రాష్ట్ర కాలం నుంచే ఈ కళాశాల నుంచి అనేక మంది ఉపాధ్యాయులు తయారై రాష్ట్ర వ్యాప్తంగా సేవలందిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ విద్యాసంస్థకు గొప్ప చరిత్ర ఉందని, ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ నేటి విద్యార్థులు కూడా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. త్వరలో డీఎస్సీ నిర్వహించే అవకాశం ఉందని కూడా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్ ఎస్. శేఖర్, నాయకులు లీడర్ రఘు, కళాశాల పర్యవేక్షకులు కె. రామకృష్ణరావు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరుపేదలకు అండగా షబ్బీర్ అలీ

లబ్ధిదారులకు బట్టలు అందజేసిన మాజీ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్



**మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** దోమకొండ. ఇల్లు లేని నిరుపేదలకు మాజీ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అండగా నిలుస్తున్నారని దోమకొండ సర్పంచ్ ఐరేని నర్సయ్య, మాజీ జెడ్పిటిసి తీగల తిర్మల్ గౌడ్ , జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి అన్నారు. శనివారం దోమకొండలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీతారాం మధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. లబ్ధిదారులు సాహెబ్ గారి గంగామణి- బాలయ్య, సాహెబ్ గారి ఇందిర- లక్ష్మీపతిల గృహప్రవేశాల సందర్భంగా వారికి మాజీ జెడ్పిటిసి సభ్యుడు తిరుమల్ గౌడ్ బట్టలను అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చొరవతోనే నిరుపేదలకు ఇల్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలు, గుడిసెల్లో నివసిస్తున్న వారికి మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయటం కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో నిరుపేదలు సంబర పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు అబ్రబోయిన స్వామి, తాటిపల్లి శ్రీకాంత్, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి నాయకులు నల్లపు శ్రీనివాస్. నర్సారెడ్డి, మల్లేష్ యాదవ్, శమ్మీ, డాక్టర్ రాజు, అబ్రబోయిన రాజు, నయీమ్, నర్సింలు, మహమ్మద్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ వ్యాపారుల సిండికేట్..?



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** అమెరికా, ఇజ్రాయెల్ - ఇరాన్ యుద్ధం కారణంగా వంట నూనెల ధరలు పెరిగే అవకాశం ఉంది. ఇదే అదనుగా హోల్ సేల్ వ్యాపారులు సిండికేట్గా మారి భారీగా దిగుమతులు చేసుకొని కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచేలా ప్లాన్ చేస్తున్నట్లు చర్చ జరుగుతోంది. 2022 రష్యా ఉక్రెయిన్ యుద్ధ సమయంలోనూ ఇలా సిండికేట్ గా మారి భారీగా లాభాలు ఆర్జించారు.

# వాగులు లేని గ్రామాలకు ఇసుక సరఫరా ఎలా

నిర్మాణాలు, అభివృద్ధి పనులు నిలిచిపోవాల్సిందేనా.....

వాగులు ఉన్న గ్రామాల తీర్మానాల పట్ల ప్రజల ఆయోమయం....

**రాజపేట మార్చి 7. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని వివిధ గ్రామాలలోని వాగులు ఉన్న గ్రామపంచాయతీలు ఇసుక రవాణా పై నిషేధిత తీర్మానాలు చేయడంతో వాగులు లేని గ్రామాలలో అభివృద్ధి, నిర్మాణం పనులకు ఆటంకాలు మొదలయ్యాయి. మండలంలోని 11 గ్రామాల పరిధిలో వాగులు ఉండగా, మరో 14 గ్రామాలకు వాగులు లేవు. ఇటీవల బాధ్యతల స్వీకరించిన నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామసభలలో ఇసుక రవాణాపై తీర్మానాలు చేశారు. తమ గ్రామాలకు మాత్రమే తీసుక రవాణా చేసుకోవాలని, ఇతర గ్రామాలకు ఎలాంటి అనుమతులు ఉండవని ఆ తీర్మానంలో నిర్వహించారు. ఆ తీర్మాణపతులను సంబంధిత అధికారుల సైతం అందజేశారు. ఈ నిర్ణయంతో ఇసుక వాగులు లేని పదకొండు గ్రామపంచాయతీలలో ప్రభుత్వ, ప్రైవేటు నిర్మాణాలకు ఆటంకాలు మొదలయ్యాయి. ఇసుక అనుమతి కోసం 14 గ్రామ పంచాయతీలలోని ప్రజలు రెవెన్యూ కార్యాలయాలకు వచ్చి నిరాశతో వెనుతిరిగిపోతున్నారు. పరిస్థితి విషాగ్నించక ముందే దొంగ దారిలో పుష్కర వానకు అవకాశం కల్పించకుండా, అధికారులు నిర్ణయాలు తీసుకొని, వాగులు లేని గ్రామాల ప్రజలు కోరుతున్నారు....

# నార్కెట్‌పల్లి లో సందడి చేసిన డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత...!

అనిల్ రెడ్డి కుమార్తెను ఆశీర్వదించిన నేతలు




**నార్కట్ పల్లి మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని నార్కెట్‌పల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు అనిల్ రెడ్డి కుమార్తె ప్రథమ జన్మదిన వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి..ఈ శుభకార్యానికి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులు పున్న కైలాష్ నేత గముఖ్య అతిథిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా పున్న కైలాష్ నేత కేక్ కట్ చేయించి తన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు..అనిల్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి కాసేపు ముచ్చటించిన ఆయన,పార్టీ కోసం అనిల్ రెడ్డి అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ వేడుకలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు నార్కెట్‌పల్లి పట్టణ ప్రముఖులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులను అనిల్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు..

# వివాదంలో నటుడు రాజేంద్రప్రసాద్....



**హైదరాబాద్ మార్చి 7.(అఖండభూమి న్యూస్):** తెలుగు సినీ పరిశ్రమలో ఎంతో మంది నటులు ఉన్న సంగతి తెలిసిందే. ఇందులో కొంత మంది మాత్రమే పాపులర్ అవుతూ ఉంటారు. ఇండస్ట్రీని దున్నేస్తుంటారు. అలాంటి వారిలో సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ ఒకరు. చిన్న చిన్న పాత్రలు చేస్తూనే ఇండస్ట్రీలో ఎదిగిన రాజేంద్ర ప్రసాద్, ఒకప్పుడు కామెడీ, ఫ్యామిలీ హీరోగా ఎన్నో సినిమాలు చేశారు. ఇప్పటికీ ఆ సినిమాలను టీవీలలో జనాలు ఎగబడి చూస్తూ ఉంటారు. ఇక ప్రస్తుతం ఆయన హీరో లేదా హీరోయిన్ తండ్రి పాత్రలలో మెరుస్తున్నారు. అలాంటి గొప్ప నటుడు రాజేంద్ర ప్రసాద్ మరో వివాదంలో చిక్కుకున్నారు. ఫోటో అడిగిన ఓ కుర్రాడిని తోసేసి అడ్డంగా దొరికిపోయారు. ఈ సంఘటన వైరల్ గా మారింది. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కుమారుడి వివాహం తాజాగా జరిగిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా చాలా మంది రాజకీయ ప్రముఖులు, సినీ నటులు, వ్యాపారవేత్తలు, దిగ్గజాలు ఈ పెళ్లి కార్యక్రమానికి వచ్చారు. ఇందులో భాగంగానే నటుడు రాజేంద్ర ప్రసాద్ కూడా ఈ ఈవెంట్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ చేసిన పని వివాదంగా మారింది. సెల్ఫీ అడిగిన ఓ పిల్లాడిని, చిరాకుగా పక్కకు తోసేసాడు రాజేంద్ర ప్రసాద్. ఈ వీడియో వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజెన్స్ తమ స్టైల్ లో రియాక్ట్ అవుతున్నారు. సెల్ఫీ అడిగితే ఇవ్వాలి, లేదా కుదరదని చెప్పాలి. కానీ ఇలా ఆ కుర్రాడిని తోసేయడం ఏంటి, కొంచమైనా రాజేంద్ర ప్రసాద్ కు బుద్ధి ఉందా అంటూ సీరియస్ అవుతున్నారు నెటిజన్స్. వెంటనే ఆ కుర్రాడికి రాజేంద్ర ప్రసాద్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. జనాలు తమ కష్టార్జితంతో టికెట్లు కొని సినిమా చూస్తే బతికే రాజేంద్ర ప్రసాద్ ఇలా వ్యవహరించడం చాలా తప్పు అంటూ కౌంటర్ ఇస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఈ మధ్య కాలంలో సినిమా వేదికలపైన కూడా రాజేందర్ ప్రసాద్ నోరు జారడం చూశాం. బ్రహ్మానందం లాంటి నటులనే టార్గెట్ చేసి వేదికల పైన వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు రాజేంద్ర ప్రసాద్. అలాంటి సంఘటనలు మరువకముందే ఇప్పుడు ఈ వివాదంలో చిక్కుకోవడం గమనార్హం.

# చమురు నిలువలపై అపోహలు వద్దు





**ఆలేరు మార్చి 7. (అఖండభూమి న్యూస్):** వివిధ దేశాలు యుద్ధంలో మునిగి ఉండడంతో భారతదేశానికి చమురు ముంచుకొస్తుంది. భారతదేశంలో 25 రోజులకే ఆయిల్ నిల్వలు ఉన్నట్లు వస్తున్న వార్తలను భారత ప్రభుత్వం ఖండి. ప్రస్తుతం భారతదేశంలో సుమారు నాలుగువేల కోట్ల లీటర్ల (250 మిలియన్ బ్యారెళ్ల) ముడిచమురు, పెట్రోలియం నిల్వలు ఉన్నాయని ప్రకటించింది. ఇవి పూర్తిస్థాయిలో ఏడు నుండి ఎనిమిది వారాలకు సరిపోతాయని తెలిపింది. విశాఖపట్నం, మంగళూరు, పదూర్లలోని భూగర్భ కేంద్రాలు, టెర్మినల్లలో ఈ నిలువలు సురక్షితంగా ఉన్నాయని ప్రకటించింది. తప్పుడు వార్తలను నమ్మొద్దని సూచించింది....

# సిరిపురంలో సందడి చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి...!

తన వ్యక్తిగత సహాయకుడిని ఆశీర్వదించిన మునుగోడు శాసనసభ్యులు








**రామన్నపేట మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో శనివారం సందడి నెలకొంది..మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిరిపురం గ్రామాన్ని సందర్శించి, తన వ్యక్తిగత సహాయకులలో ఒకరైన ఏళ్ల ప్రదీప్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు..ప్రదీప్ రెడ్డి వివాహానికి ముందు జరిగిన పెళ్ళికొడుకు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, నూతన వరుడుని నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు..తన వెంట ఎప్పుడూ ఉంటూ, ప్రజా సేవలో తనకు అండగా నిలిచే ప్రదీప్ రెడ్డి ఇంటి వేడుకలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు..ప్రజాప్రతినిధుల సందడి,ఎమ్మెల్యే రాకతో సిరిపురం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది..రాజగోపాల్ రెడ్డిని చూసేందుకు స్థానిక ప్రజలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ప్రదీప్ రెడ్డి కుటుంబ సభ్యులతో ముచ్చటించిన ఎమ్మెల్యే, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి నాయకులు, కోమటిరెడ్డి అభిమానులు మరియు గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..ప్రదీప్ రెడ్డి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి, తమ ఇంటి శుభకార్యానికి విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు..

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న గొంగిడి దంపతులు







**ఆలేరు మార్చి 7. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని నాగినేనిపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి మేనకోడలి వివాహ వేడుకలు శనివారం నాడు జరిగాయి. ఈ వివాహ మహోత్సవంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునీత, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి దంపతులు పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి తో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం తుర్కపల్లి మండలంలోని గంధమల్ల గ్రామ మాజీ సర్పంచ్ అనుముల వెంకట్ రెడ్డి నూతన గృహ ప్రవేశం సందర్భంగా ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ 12 వ వార్డు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు యెడపల్లి మహేష్ పితృమూర్తి చిన్న స్వామి మరణించిన విషయం తెలుసుకున్న వారు హుటాహుటిన మృతుని నివాసానికి వెళ్లి, ఆయన పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు.మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ శ్రీ గొంగిడి మహేందర్ రెడ్డి గారు. బొమ్మలరామారం మండలం, నాగినేనిపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి గారి మేనకోడలి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గారు మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రా రెడ్డి గారు మరియు మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు..

[3/7, 1:21 PM] +91 90143 41641: యాదగిరిగుట్ట మండలం, వంగపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ 12 వ వార్డు మెంబర్ యెడపల్లి మహేష్ గారి తండ్రి యెడపల్లి చిన్న స్వామి గారు మరణించగా వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గారు..

[3/7, 4:53 PM] +91 90143 41641: తుర్కపల్లి మండలం, గంధమల్ల గ్రామ మాజీ సర్పంచ్ అనుముల వెంకట్ రెడ్డి గారి నూతన గృహ ప్రవేశం సందర్భంగా వారికి ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గారు మరియు బిఆర్ఎస్ నాయకులు..

# సుచరిత రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి

-వ్యాపారవేత్తగాను రాణిస్తూ..

-అంకాపూర్ లో స్పైసెస్ బ్రాండ్ స్థాపన..

-రసాయనాలు లేని మసాలాలను అందించాలనే సంకల్పంతో..

-రైతుల నుంచి నేరుగా పసుపు కొనుగోలు..

-రాకేష్ రెడ్డి ఫౌండేషన్ తో సేవా కార్యక్రమాలు..

-మహిళా దినోత్సవం సందర్భంగా అఖండ భూమి ప్రత్యేక స్టోరీ..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గం ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ గ్రామానికి చెందిన పైడి సుచరిత రెడ్డి వ్యాపారవేత్తగా రాణిస్తూనే సామాజిక సేవ చేస్తూ నేటి మహిళ లోకానికి, యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రతి ఇంటికి రసాయనాలు, కల్తీ లేని మసాలాలను అందించాలనే లక్ష్యంతో స్పైసెస్ బ్రాండ్ ను స్థాపించి, గ్రామ మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న సుచరిత రెడ్డి పై మహిళా దినోత్సవం సందర్భంగా సుచరిత రెడ్డి ప్రత్యేక కథనం. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామానికి చెందిన పైడి సుచరిత రెడ్డి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కుమార్తె. ఉన్నత చదువులు చదివి వ్యాపారంలో రాణించి యువతకు, మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో వ్యాపార రంగంలో ప్రవేశించారు. దూరదృష్టి కలిగిన వ్యాపారవేత్తగా రైతులు పండించిన పసుపును మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేసి అంకాపూర్ స్పైసెస్ బ్రాండ్ ను స్థాపించారు. గ్రామీణ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని 2024లో స్పైసెస్ బ్రాండ్ ను ప్రారంభించిన మహిళ వ్యాపారవేత్తల్లో సుచరిత ఒకరు. రైతుల వద్ద నుంచి నేరుగా పసుపు కొనుగోలు చేసి రసాయనాలు లేని స్వచ్ఛమైన మసాలాలను ప్రతి ఇంటికి అందించాలని లక్ష్యంతో ఈ బ్రాండ్ ను స్థాపించారు. మసాలాలలో కృతిమ రంగులు, రసాయనాలు, కల్తీ పదార్థాలు ఉపయోగిస్తున్నారని గమనించారు. ఆహార పదార్థాలలో ఉపయోగించే మసాలాలు రసాయనాలతో కూడిన కల్తీ జరుగుతున్నందున నాణ్యమైన మసాలాలు అందించాలనే దృఢసంకల్పంతో అంకాపూర్ స్పైసెస్ కు పునాది పడింది. చిన్న ప్రయత్నంగా ప్రారంభమైన వ్యాపార ప్రయాణం తొందరగా ఉద్యమంగా మారింది. రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేసి గ్రామంలోని మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. రెండేళ్లలోనే అంకాపూర్ గ్రామంలో మార్పు స్పష్టంగా కనిపించింది. యువ వ్యాపారవేత్తగా సుచరిత రెడ్డి రాణించడం గ్రామంలోని యువతకు ప్రేరణగా నిలిచింది. అంకాపూర్ స్పైసెస్ విజయాన్ని చూసి గ్రామంలోని పలువురు యువకులు తమ స్వంత మసాలా స్టార్టప్ బ్రాండ్లు ప్రారంభించారు. ఈ నూతన వ్యాపారం వలన గ్రామ ఆర్థిక స్థితి మెరుగుపడింది. రైతుల జీవనోపాధి బలపడింది. అంకాపూర్ మసాలా వ్యాపారంలో కేంద్రంగా మారి కొత్త అవకాశాలకు నాంది పలుకుతుంది.

### సామాజిక సేవలోను సుచరిత రెడ్డి

వ్యాపారవేత్తగానే కాకుండా సామాజిక సేవలో సైతం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కుమార్తె పైడి సుచరిత రెడ్డి రాణిస్తున్నారు. పైడి రాకేష్ రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ గా కొనసాగుతూ అవసరమైన వారికి ఉచిత వైద్య శిబిరాలు, విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, ఉద్యోగ అవకాశాలు అందించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రజా జీవితంలో సైతం సుచరిత రెడ్డి ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఒక ప్రముఖ రాజకీయ పార్టీలో పొలిటికల్ స్ట్రాటజీస్ట్ గా పని చేస్తూ గ్రామీణాభివృద్ధి, ప్రజా సంక్షేమం, అవకాశాల పెంపు కోసం వ్యూహాత్మకంగా సుచరిత రెడ్డి సేవలందిస్తూ నేటి మహిళా లోకానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

# ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం

సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డా.సుధాకర్ గౌడ్ ..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 7 (అఖండ భూమి న్యూస్);** సౌత్ క్యాంపస్ లో విద్యార్థులు ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడినా,క్రమశిక్షణ ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవని ప్రిన్సిపల్ డా. సుధాకర్ గౌడ్ హెచ్చరించారు. మొన్న జరిగిన సంఘటనలో కొంతమంది విద్యార్థులను హాస్టల్ నుంచి తాత్కాలికంగా సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఆ రోజు సంఘటన నేపథ్యంలో ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో అధ్యాపకుల సమావేశం శనివారం నిర్వహించారు.అన్ని అంశాలపై కూలంకషంగా చర్చించారు.తీసుకోవాల్సిన చర్యలను నిర్ణయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా. సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ. ఎం జరిగిన సంఘటన పట్ల బాధను వ్యక్తం చేశారు. విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడడం చట్టరీత్యా నేరం అన్నారు. ఈ విషయంలో విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది అని తెలిపారు. నేటి నుంచి మరొక్క సారి అన్ని విభాగాల విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామని సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. యూనివర్సిటీ తరపున కమిటీ వేశామని కమిటీ నివేదిక ఆధారంగా ఎవరు తప్పు చేసినట్టు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతీ విద్యార్థి విశ్వ విద్యాలయ నిబంధనలకు కట్టుబడి ఉండాలని తెలిపారు. ఆయా విభాగాల అధ్యక్షులు విద్యార్థుల ప్రవర్త పట్ల, వారి చదువు పట్ల శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు సకాలంలో క్లాస్ లకు హాజరయ్యేలా చూడాలని, క్రమ శిక్షణ పాటించేలా చూడాలని తెలిపారు. ప్రిన్సిపల్ పిలుపు మేరకు ఫిజిక్స్, పొలిటికల్ సైన్స్ విభాగాల్లో విద్యార్థులతో సమావేశాలు పూర్తి అయ్యాయి.మిగిలిన విభాగాలు కూడా పూర్తి చెయ్యాలని తెలిపారు. తర్వాతి చర్యగా పోలీస్ ల సహాయంతో మరొక్కమారు అందరూ సీనియర్ ,జూనియర్ విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో హాస్టల్ వార్డెన్ లు డా.సునీత,డా.యాలాద్రి ~~~ డా. సరిత పిట్ల, ఫిజిక్స్ హెడ్ డా. మోహన్ బాబు, సోషల్ వర్క్ హెడ్ డా. అంజయ్య, జియో ఇన్ఫర్మాటిక్స్ హెడ్ డా. సబిత, అధ్యాపకులు డా. హరిత లక్కరాజు, డా. ప్రతిజ్ఞ, డా. నారాయణ, డా. నిరంజన్,డా.వైశాలి, డా. నర్సయ్య, డా. రమాదేవి, శ్రీకాంత్, దిలీప్, డా. శ్రీమాత, డా.ఇంద్రకరణ్,శ్రీకాంత్, డా.పోతన్న,డా. కనకయ్య, డా. ఆఫ్రీన్, డా. వెంకట్రెడ్డి, డా. మహిపాల్, డా. విజయ్ కుమార్, డా. సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారా సమస్యల శాశ్వత పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం...

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు

మహమ్మద్ అలీ షబ్బీర్..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 7 (అఖండ భూమి న్యూస్);** బంజారా సమస్యలకు శాశ్వత పరిష్కారంతోపాటు వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. శనివారం శ్రీకాంత్ సేవాలాల్ మహారాజులు 2008వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని సందర్భంగా మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బిసి , మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని, గిరిజన సోదరీమణులతో కలిసి నృత్యం చేసి వారిలో ఒకరిగా కలిసిపోయారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ . బంజారా భవన్ , స్థల సమస్యల పరిష్కారం చేస్తాను అన్నారు. ప్రభుత్వం తరపున బంజారా భవన్ నిర్మాణం కోసం ఇప్పటికే ఒక ఎకరం స్థలాన్ని కేటాయించడం జరిగింది. ఈ స్థలానికి సంబంధించి ఏదైనా సాంకేతిక సమస్యలు లేదా ఇతర అడ్డంకులు ఉంటే, వాటన్నింటినీ స్వయంగా పర్యవేక్షించి త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నాను అని అన్నారు. అంతేకాకుండా, ఈ భవనానికి రక్షణగా అవసరమయ్యే ప్రహరీ గోడ నిర్మాణానికి నా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాను. అన్నారు "నాకు ఆధ్యాత్మిక గురువులు రామారావు మహారాజ్ తో ఎంతో కాలంగా మంచి అనుబంధం ఉంది. వారిపై ఉన్న గౌరవంతోనే ఈరోజు వారి మనుమడితో కూడా అదే రీతిలో సంబంధ బాంధవ్యాలను కొనసాగిస్తున్నాను అని అన్నారు. బంజారా సమాజంతో నాకున్నది కేవలం రాజకీయ సంబంధం కాదు, అది ఒక కుటుంబ అనుబంధం. అని గుర్తు చేశారు. మీ సమస్యలకు నేనున్నాననే భరోసా "ముఖ్యమంత్రి నన్ను ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విభాగాల సలహాదారుగా నియమించారు అని అన్నారు. గిరిజన బిడ్డలైన మీ సమస్యలు ఏవైనా నా దృష్టికి తీసుకురండి. మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుండి లభించాల్సిన ప్రతి సాయాన్ని మీకు అందేలా చూస్తాను అని అన్నారు. నా శక్తి వంచన లేకుండా మీ సంక్షేమం కోసం కృషి చేస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు


నాయకులు: మల్లికార్జున్ (డిసిసి అధ్యక్షులు), కైలా శ్రీనివాసరావు (మాజీ డిసిసి అధ్యక్షులు)

ప్రజా ప్రతినిధులు: చంద్రకాంత్ రెడ్డి (గ్రంధాలయ చైర్మన్), చంద్రకరణ్ రెడ్డి (పిసిసి జనరల్ సెక్రెటరీ)

స్థానిక నేతలు: ఉమా శ్రీనివాస్ (మున్సిపల్ చైర్మన్), ఐరేని సందీప్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, భీమ్ రెడ్డి, గణేష్ నాయక్, మోతిలాల్, నవసిలాల్ నాయక్, సధనాయక్ మరియు ఇతర కాంగ్రెస్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# పాఠశాలలోనూ తనిఖీ చేసిన ప్యానల్ ఇన్స్పెక్షన్ బృందం



**ఆత్మకూర్ ఎం మార్చి 7. (అఖండభూమి న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు, మౌనిక సదుపాయాలను అంచనా వేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్యానల్ ఇన్స్పెక్షన్ బృందం శనివారం నాడు ఆత్మకూరు ఎం మండలంలోని పల్లెర్ల ప్రాథమిక పాఠశాల, ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసింది. ఈ సందర్భంగా నోడల్ అధికారి బి రవి కిరణ్ మాట్లాడుతూ పాఠశాలల విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాల పనితీరును ప్యానల్ ఇన్స్పెక్షన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత, క్రీడలు, లైబ్రరీ నిర్వహణ, ఉపాధ్యాయుల డైరీలో, బోధన తీరును, ఎఫ్ ఎల్ ఎన్, ఎఫ్ ఎల్ ఎస్, ఉపాధ్యాయుల హాజరు, స్టాక్ రిజిస్టర్లు, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి, తృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు వనం వెంకటేశ్వర్లు, సత్తిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి కృష్ణవేణి, ఉపాధ్యాయులు మోహన్ కుమార్, సోమయ్య, ఈ రజిత, తదితరులు పాల్గొన్నారు....

# రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలి

సిపిఎం డిమాండ్....




**ఆలేరు మార్చి 7. (అఖండభూమి న్యూస్):** ప్రభుత్వం రాష్ట్రంలోని పైథాన్ గానికి రైతు భరోసాను వెంటనే అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వ్యాసంగి సీజన్ ప్రారంభంలో ఇవ్వాల్సిన రైతు భరోసా నిధులు, ఎన్నికల కోడ్ పేరుతో కాలయాపన చేశారని ఆరోపించారు. ఎన్నికల కోడ్ ముగిసిన నేటి వరకు ఇవ్వకపోవడం వలన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేసి, రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఇస్తామన్న 2500 రూపాయల ఆర్థిక సహాయాన్ని, గత మూడు సంవత్సరాలుగా నూతన పెన్షన్ మంజూరు చేయడం లేదని ఆరోపించారు. అర్హులైన పేద ప్రజలకు పెన్షన్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న వేసవికాలంలో గ్రామాలలో మంచినీటి కొరత లేకుండా చూడాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి సూచించారు. గ్రామాలలో పేరుకుపోయిన సమస్యల అధ్యయనం కోసం మార్చి 8 నుండి 31 వరకు ఇంటింటికి సిపిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సర్వే ద్వారా వచ్చిన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చేందుకు పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, కార్యదర్శి వర్గ సభ్యులు సుదగాని సత్య రాజయ్య, జూకంటి పౌల్, నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, శంకర్, రావణ్, చౌడబోయిన యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గం నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసేంతవరకు దీర్ఘకాలిక పోరాటాలు సిద్ధం కండి



**బెల్లంపల్లి మార్చి 07(అఖండ భూమి న్యూస్):**కార్మిక వర్గం నాలుగు లేబర్ కోడ్ ను రద్దు చేసేంతవరకు దీర్ఘకాలికా పోరాటాలకు సిద్ధం కావాలని,అలాగే నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక (జేఏసీ) ఆధ్వర్యంలో శనివారం గోలేటి వర్క్ షాప్ లో కార్మికులను కలవడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో కార్మికులను ఉద్దేశించి జే ఏ సీ నాయకులు మాట్లాడుతూ... కార్పొరేట్లకు అనుకూలంగా,కాంట్రాక్ట్ ఈకరణకు దారులు తెరుస్తూ కార్మికులకు ఉద్యోగ భద్రత వేతన భద్రత లేకుండా ఈ నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయడానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ అమలు చేయుటకు పూనుకున్నారు. ప్రైవేటీకరణకు అడ్డంకిగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలు మార్చడమే తమ ధ్యేయంగా పెట్టుకున్నారు.ఇప్పటికే దేశంలోని నవరత్నా మినీ రత్న మహారత్న కంపెనీలను ఆదాని అంబానీ జిందాల్ లాంటి కంపెనీలకు కట్టబెట్టిన కేంద్ర ప్రభుత్వం.బొగ్గు పరిశ్రమను ప్రైవేటీకరించడంతోపాటు ముఖ్యంగా సింగరేణి సంస్థను కూడా నిర్వీర్యం చేయడానికి సింగరేణి ఎక్స్ప్లోరేషన్ చేసిన బొగ్గు నిల్వలను కార్పొరేట్ల కట్టబెట్టడానికి దాంట్లో భాగమే అన్నారు.ఈ విధానాలు కాబట్టి నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేసేంతవరకు దీర్ఘకాలిక పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పీ.రాజబాబు,శివారెడ్డి, భోగె రవీందర్,టిఎన్టియుసి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ టీ.మని రామ్ సింగ్,జీ. దుర్గయ్య,ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఎండి చాంద్ పాషా,బండారి తిరుపతి ఐఎఫ్టియు జిల్లా కన్వీనర్,అంబాల మహేందర్ సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు,ఎన్నాం శంకర్ బెల్లంపల్లి ఏరియా బాధ్యులు,నీరటి రాజన్న టిఎస్యుఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,ఏఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఏం.పోషమల్లు తదితరులు పాల్గొన్నారు...

# నరసింహ మరణం కార్మిక వర్గానికి తీరనిలోటు



**రామన్నపేట మార్చి 7. (అఖండభూమి న్యూస్):** నరసింహ మరణం కార్మిక వర్గానికి తీరని లోటు అని అఖిలభారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గోరిగె స్వాములు అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికులు గాదె నరసింహ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న వారు హుటాహుతిన సిఐటియు నాయకులు, గ్రామపంచాయతీ కార్మిక సంఘం నేతలతో కలిసి, నరసింహ నివాసానికి వెళ్లి, ఆయన పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నరసింహ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేసిన కూచిని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నకిరేకంటి రాము, మండల నాయకులు వెంకటరెడ్డి, సిఐటియు నాయకులు, కార్యకర్తలు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు

హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్,కౌన్సిలర్లు,నాయకులు

గ్రంథాలయం,తరగతి గదులు, ప్రయోగశాలలు శుభ్రం చేయించిన ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్

బోధన,బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఎవరికి వారు శుభ్రత పాటించాలని పిలుపు



**బెల్లంపల్లి మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 10 రోజులపాటు చేపట్టనున్న వివిధ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మొదటి రోజైన శుక్రవారం కళాశాలలో స్పెషల్ డ్రైవ్ ప్రారంభించి వివిధ కమిటీలు ఏర్పాటు చేశారు.రెండవ రోజు శనివారం కళాశాల గ్రంథాలయం, తరగతి గదులు,ప్రయోగశాలలు శుభ్రం చేయించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి, కౌన్సిలర్లు నీలి హారిక,శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దావ రమేష్ బాబు తదితరులు హాజరయ్యారు.ప్రజలంతా పట్టణ పరిశుభ్రతకు పాటుపడాలని చైర్పర్సన్ స్వాతి పిలుపునిచ్చారు.

**సంస్థాగత బలోపేతానికి కృషి**

ఆయా గదులను సమగ్రంగా శుభ్రం చేయించడంతోపాటు వివిధ విభాగాల నుండి వ్యర్థ పదార్థాలను,తుక్కును తొలగించినట్లు ప్రిన్సిపాల్ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా సంస్థాగత బలోపేతానికి కృషి చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ ఎవరికివారు శుభ్రత పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్,వైస్ ప్రిన్సిపాల్ అలాగే గ్రంథాలయ ఇన్చార్జి మేడ తిరుపతి,మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి,కౌన్సిలర్లు నీలి హారిక, శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దావ రమేష్ బాబు,అసిస్టెంట్ ప్రొఫెసర్లు,అధ్యాపకులు సూపరింటెండెంట్, బోధనేతర సిబ్బంది,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు...

# జోరుగా 99 రోజుల ప్రణాళిక కార్యక్రమం



**ఆలేరు మార్చి 7.(అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని 8, 12 వార్డులలో పారిశుద్ధ్య కార్యక్రమాలను మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ పరిశీలించారు. ఆయా వార్డుల ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డుల వారీగా సమస్యలతో నివేదికను రూపొందించి పరిష్కార మార్గాలను చూపుతామని ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు. ఆయా కాలనీల పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ప్రగతిని చైర్మన్ బాలమణి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, కౌన్సిలర్లు జెట్ట నీరజ సిద్ధులు, జూకంటి సంపత్, మల్లెల సరిత శ్రీకాంత్, పస్తం ఆంజనేయులు, బీజని కళ్యాణి మధు, పాశికంటి సంపత్, బొట్ల సంపత్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం ఏ ఎజాస్, నాయకులు ఎగ్గిడి శ్రీశైలం, మోర్తల మోహన్ రెడ్డి, ముదిగొండ శ్రీకాంత్, శికిలం శ్రీను, ఎగ్గిడి అబ్బులు, ప్రజలు పాల్గొన్నారు.....

# వధూవరులను ఆశీర్వదించిన బండ్రు



**ఆలేరు మార్చి 7. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని నాగినేనిపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి విజయలక్ష్మి మహిపాల్ రెడ్డి మేనకోడలు అనూష వివాహం రాజేందర్ రెడ్డి తో శనివారం నాడు మేడ్చల్ రంగారెడ్డి జిల్లా ఘట్కేసర్ మండలంలోని ఔషపూర్ గ్రామంలో గల డీజిఆర్ కన్వెన్షన్ హాలులో జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ ప్రభాకర్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# ఉచిత వైద్య శిబిరానికి అనుహ్యా స్పందన



**ఆలేరు మార్చి 7. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని పోచమ్మ దేవాలయం సమీపంలో ఎనిమిదో వార్డు మున్సిపల్ కౌన్సిలర్, సంఘమిత్ర సేవ వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి అనూహ స్పందన లభించింది. ఈ సందర్భంగా ప్రజలు ఆరోగ్య పరీక్షలను చేయించుకున్నారు....

# 99 రోజుల కార్యచరణ ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి

మంత్రులు, ప్రభుత్వ విప్ సూచన....



**నల్లగొండ మార్చి 7. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా, శనివారంనాడు నల్గొండ జిల్లా కేంద్రంలోని ఉదయాదిత్య భవనంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యతో పాటు ఉమ్మడి నల్గొండ చెందిన ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు కలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో నల్లగొండ ,సూర్యపేట మరియు యాదాద్రి భువనగిరి జిల్లాలకు సంబంధించిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు....

# 12వ తరగతి ఫెయిల్ నుంచి న్యూరోసర్జన్ వరకు

తాండూర్ బిడ్డ డా.బండారి తిరుపతి విజయగాథ


DR.THIRUPATHI BANDARI
M.B.B.S.,M.S.,DrNB
CONSULTANT NEUROSURGEON
ADVANCED SPINE AND BRAIN SURGEON

**బెల్లంపల్లి మార్చి 07(అఖండ భూమి న్యూస్):**మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని రాజీవ్ నగర్కు చెందిన డా.బండారి తిరుపతి తన కష్టం, పట్టుదలతో న్యూరోసర్జన్గా ఎదిగి యువతకు ఆదర్శంగా నిలిచారు. మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన అయన తెలుగు మాధ్యమంలో చదువుకున్న ఆయన ప్రయాణం ఎంతో ప్రేరణాత్మకంగా నిలిచింది.డాక్టర్ బండారి తిరుపతి తన ప్రాథమిక విద్యను తాండూర్లోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో 1వ తరగతి నుంచి 6వ తరగతి వరకు అభ్యసించారు. అనంతరం శ్రీ విష్ణు శివ నికేతన్ హై స్కూల్,తాండూర్లో 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుకున్నారు.తదుపరి బెల్లంపల్లిలోని ప్రగతి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు.విద్యాభ్యాసంలో మధ్యలో కొన్ని అపజయాలు ఎదురైనా ఆయన వెనక్కితగ్గలేదు.కఠినంగా శ్రమించి 2009లో నిర్వహించిన ఈఎంసెట్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 72వ ర్యాంక్ సాధించడంతో పాటు భౌతిక శాస్త్రంలో రాష్ట్ర ప్రథమ స్థానం సాధించి ఎంబీబీఎస్ సీటు పొందారు.ఆ తరువాత కరీంనగర్ లోని చల్మెడ ఆనందరావు ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో ఎంబీబీఎస్ పూర్తి చేసి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. అనంతరం నీట్ పీజీ పరీక్షలో ఎంఎస్ జనరల్ సర్జరీ సీటు సాధించి అదే కళాశాలలో పీజీ పూర్తి చేశారు. సీనియర్ రెసిడెంట్గా పనిచేస్తూ సూపర్ స్పెషాలిటీ ప్రవేశ పరీక్షలకు సిద్ధమై నీట్ సూపర్ స్పెషాలిటీ పరీక్షలో ఆల్ ఇండియా స్థాయిలో 68వ ర్యాంక్ సాధించి హైదరాబాద్లోని సిటీ న్యూరో సెంటర్ లో డీఎన్బీ న్యూరోసర్జరీ రెసిడెన్సీలో చేరారు.తన ప్రతిభతో న్యూరోసర్జరీ ఎగ్జిట్ పరీక్షలో ఆల్ ఇండియా 4వ ర్యాంక్,రాష్ట్ర స్థాయిలో 1వ ర్యాంక్ సాధించి విశిష్ట ప్రతిభ కనబరిచారు.ప్రస్తుతం హైదరాబాద్ బంజారా హిల్స్ లోని సిటీ న్యూరో సెంటర్ లో కన్సల్టెంట్ న్యూరోసర్జన్గా పనిచేస్తూ అడ్వాన్స్డ్ బ్రెయిన్ స్పైన్ సర్జరీల్లో నిపుణుడిగా సేవలందిస్తున్నారు.చిన్న గ్రామం నుంచి, తెలుగు మాధ్యమంలో చదువుకుని, మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన ఒక విద్యార్థి న్యూరోసర్జన్గా ఎదగడం సాధారణ విషయం కాదు.డా.బండారి తిరుపతి ఈ విజయగాథ యువతకు స్ఫూర్తినిచ్చే గొప్ప ఉదాహరణగా నిలుస్తోంది.ఆయన జీవన ప్రయాణం ఒక సందేశాన్ని ఇస్తోంది.. "పట్టుదలతో కష్టపడితే అసాధ్యం అనేది ఏదీ లేదు.అన్నది నిజం చేసారు...

# అపోహాలను ప్రజలు నమ్మొద్దు

ప్రభుత్వ విప్ బీర్ల....




**యాదగిరిగుట్ట మార్చి 7. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని పలు ప్రాంతాలలో నివాసాలు పోతాయిఅనే అసత్యప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం నాడు నల్లగొండ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకునే నిర్ణయం వలన ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని చెప్పారు. ప్రజలను అయోమయానికి గురిచేస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు....

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం....



**మోత్కూర్ మార్చి 7.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోని పొడిచేడు గ్రామంలోని పాఠశాలలో శనివారం నాడు సూపర్ పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులు, అధికారులుగా మరి బాధ్యతలను స్వీకరించి, తరగతులను బోధించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ జట్ట సైదులు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు...

# తుపాకులతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ముందు లొంగిపోయిన మావోయిస్టులు



**హైదరాబాద్ మార్చి 7. (అఖండభూమి న్యూస్):** మావోయిస్టు పార్టీకి చెందిన 130 మంది తుపాకులతో సహా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో శనివారం నాడు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు, ఒకరు రీజినల్ కమిటీ సభ్యులు, పదిమంది డివిజన్ కమిటీ సభ్యులు, 46 మంది ఏరియా కమిటీ సభ్యులు, 70 మంది పార్టీ సభ్యులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. 124 తుపాకులను ఈ సందర్భంగా వారు పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ లొంగిపోయిన మావోయిస్టులను జనజీవనస్రవంతిలోకి ఆహ్వానిస్తూ, వారి రక్షణ కోసం ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నాను హామీ ఇచ్చారు....

# 99 రోజుల ప్రణాళిక ఎవరికోసం

మాజీమంత్రి హరీష్..



**హైదరాబాద్ మార్చి 7. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఏమి చేశారని 99 రోజుల ప్రణాళిక పెట్టారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ప్రశ్నించారు. శనివారం నాడు ఏం మొహం పెట్టుకొని 99 రోజుల ప్రాణాలకు పోతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు, మహిళలకు ఈ కార్యక్రమం ద్వారా ఏమి చెబుతారని నిలదీశారు. అవ్వ, తాతలకు ఒక్క నూతన పెన్షన్ ఇచ్చావా అని ప్రశ్నించారు. భర్తలు చనిపోయిన చెల్లెమ్మలకు ఒక్క పెన్షన్ ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి రాష్ట్రంలో మూడు లక్షల పెన్షన్లు తీసేసారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చింది ఒక్కటి కూడా లేదని అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ద్వారా ప్రజలకు ఏమి చెబుతారు చెప్పాలని నిలదీశారు.

# యుద్ధం ప్రభావం వంటింటి మీద పడింది




**ఆలేరు మార్చి 7. (అఖండభూమి న్యూస్):** ప్రపంచంలోనే అనేక దేశాలు యుద్ధంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొనడంతో పెట్రోలియం ఉత్పత్తులపై తీవ్రంగా పడే ప్రమాదం ఉందని నిపుణులు ఇటీవల ప్రకటిస్తున్న విషయం తెలిసిందే. యుద్ధం ప్రభావం దేశంలోని వంటింటి మహిళలపై పడింది. కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరలను పెంచుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు మహిళలకు తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ పెంచిన గ్యాస్ ధరలతో మహిళలు ఘనంగా మహిళ దినోత్సవం జరుపుకోవాలని పిలుపునిచ్చారు అని పలువురు ఆరోపిస్తున్నారు....

# ఎండిపోయిన వరి పంట రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : కొమ్ము గణేష్...!



**చండూరు మండలం మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని,చండూరు మండలంలో సాగునీటి కోసం కాలువలు లేదా చెరువులు నీరు లేని పరిస్థితి ఉంది. రైతులు పూర్తిగా బోర్ బావులపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు..అయితే ప్రస్తుతం భూగర్భ జలాలు తగ్గిపోవడంతో బోర్ బావుల్లో నీరు లేక రైతులు వేసిన వరి పంటలు ఎండిపోతున్నాయి. ఎండిన వరి పంటలో పశువులను మేపుతూ బాధపడుతున్న రైతులు,పంట కోసం రైతులు అప్పులు చేసి విత్తనాలు, ఎరువులు, మందులు వేసినా నీటి కొరత కారణంగా పంట పూర్తిగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు..ఈ పరిస్థితిపై ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు తక్షణమే ఎకరాకు ముప్పై వేల రూపాయలు నష్టపరిహారం ప్రకటించాలని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ అన్నారు అలాగే భవిష్యత్తులో రైతులు ఇలాంటి సమస్యలు ఎదుర్కొనకుండా బోర్ బావులకు విద్యుత్ సరఫరా మెరుగుపరచడం, నీటి వనరుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన హెచ్చరిస్తున్నారు..




# పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించిన క్యామ



**హైదరాబాద్ మార్చి 7. (అఖండభూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ వైస్ ఎంపీపీ సానేమ్ కృష్ణ గౌడ్ పితృమూర్తి ఎల్లయ్య గౌడ్ మరణించిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి క్యామ మల్లేశం హుటాహుటిన మృతుని నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ నారాయణ స్కూల్ లో ఘనంగా(ఎస్.ఎల్.సి)స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్...!



**హయత్ నగర్ మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** హయత్ నగర్ నారాయణ పాఠశాలలో ఎస్.ఎల్.సి,స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు..ఈ సందర్భంగా విధ్యార్థులు ఇంగ్లీషు, గణితం,తెలుగు జనరల్ అవగాహన తదితర అంశాలపై ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి, విద్యార్థులు తమ విద్యా ప్రగతి ప్రాజెక్టులు నేర్చుకున్న విషయాలను తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు స్వయంగా వివరించారు..ధైర్యంగా మాట్లాడి తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థుల ప్రదర్శన చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు..ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు విద్యార్థుల తల్లిదండ్రులు నారాయణ విద్యాసవస్థల నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..ఈ సందర్భంగా జి.ఎం గోపాల్ రెడ్డి ఏ. జియం రవీంద్ర బాబు,మరియు ఈ కిడ్స్ కో ఆర్డినేటర్ ప్రియాంక, బ్రాంచ్ ప్రిన్సిపల్ లావణ్య, మానస, వైస్ ప్రిన్సిపల్ కవిత, లావణ్య,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రి, ప్రభుత్వ విప్



**ఆలేరు మార్చి 7. (అఖండభూమి న్యూస్):** ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలో శనివారం నాడు నిర్వహించిన నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు సంబంధించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు సన్నాహక సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలు పాల్గొని సూచనలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం మన ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ బిజని బాలమణి భాస్కర్, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్లు మంత్రి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలను శాలువాలతో సన్మానించారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం

-నేను సైతం ఆదివాసి నా నాయక్ పోడ్ చేయూతకై ఆధ్వర్యంలో..

-నాయక్ పోడ్ లను ఆదర్శంగా తీసుకోవాలి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మార్చి 07 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, గత నెల 23న అంకాపూర్ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కోమన్ పల్లి గ్రామానికి చెందిన ఆదివాసి నాయక్ పోడ్ బండారి గంగాధర్ (మధ్యాహ్న భోజన కార్మికుడు) కుటుంబానికి జిల్లా నేను నా నాయక్ పోడ్ చేయూతకై ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు గాండ్ల రామచందర్ 5 వేల రూపాయల నగదు అందజేసి, మరో 20 వేల రూపాయలను చిన్న కూతురైన బండారి గంగోత్రి పేరిట ఫిక్స్ డిపాజిట్ చేయించారు. జిల్లా లోని నాయక్ పోడ్ కులస్తులు ఆపదలో చనిపోయిన నిరుపేద కుటుంబాలకు తోచినంత సహాయం చేయాలనే సంకల్పంతో జిల్లాలోని నాయక్ పోడ్ కులస్తులు నేను సైతం నా నాయక్ పోడ్ చేయూతకై అనే ఫోన్ పే - గూగుల్ పే గ్రూపును క్రియేట్ చేసి ఆదుకోవడం చాలా గొప్ప విషయమని, అన్ని కులాల వారు నాయక్ పోడ్ కులం వారిని ఆదర్శంగా తీసుకొని ఆచరిస్తే ఎంతోమంది నిరుపేదలకు ఆదుకోవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో నాయక్ పోడ్ ఉద్యోగుల సేవా సంఘం జిల్లా సీనియర్ నాయకుడు మెట్టు రాజేశ్వర్, మినుగు రాజేశ్వర్, గడ్డం సాగర్, మినుగు నాగరాజు, తదితరులు ఉన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559